రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారీగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 107 | బుధవారం 21 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 107 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 WTDNESDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్టంపై విచారణ..

# మధ్యంతర ఉత్తర్వులపై కేంద్రం కీలక సూచన



న్యూఢిల్లీ : వక్ఫ్ చట్టం 1995లోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయదలచుకుంటే, వాటిని కేవలం మూడు కీలక అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది.విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. గతంలో ఈ కేసును విచారించిన ధర్మాసనం గుర్తించిన మూడు అంశాలకే ప్రస్తుత విచారణను కూడా పరిమితం చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ సమాధానాలను, అఫిడవిట్‌ను దాఖలు చేసిందని ఆయన గుర్తుచేశారు. అయితే, పిటిషనర్లు తాజాగా దాఖలు చేసిన లిఖితపూర్వక సమర్పణల్లో మరిన్ని కొత్త అంశాలను లేవనెత్తుతున్నారని, ప్రస్తుతానికి విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలని ఆయన అభ్యర్థించారు.కేంద్ర ప్రభుత్వ వాదనలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ... సొలిసిటర్ జనరల్ చేసిన విజ్ఞప్తిని అంగీకరించలేదు. విచారణ పరిధిని కుదించవద్దని వారు కోరారు.గతంలో ఏప్రిల్ 17న జరిగిన విచారణ సందర్భంగా బై-యూజర్ సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అదేవిధంగా, వక్ఫ్ బోర్డులలో ఎటువంటి కొత్త నియామకాలు చేపట్టబోమని కూడా అప్పట్లో కేంద్రం స్పష్టం చేసింది.కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించిన మూడు అంశాల్లో మొదటిది, వక్ఫ్ బై యూజర్ లేదా వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారానికి సంబంధించినది. ఇక రెండో అంశం, రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లిం వర్గాలు వ్యతిరేకించడం. మూడోది, వక్ఫ్ ఆస్తుల సర్వే బాధ్యతను సర్వే కమిషనర్ నుంచి జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేసే నిబంధనపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు.

# వాళ్ల కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: పవన్ కల్యాణ్

- సరిహద్దుల్లో సైనికుల కంటే ఎక్కువగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్న పవన్
- ఉగ్రవాదులకు దక్షిణాది రాష్ట్రాలు సున్నిత లక్ష్యాలని వ్యాఖ్య
- డీజీపీకి లేఖ రాసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరానని వెల్లడి
- తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశం



అమరావతి: దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంతటి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తారో, రాష్ట్రంలో అంతర్గత భద్రత విషయంలో పోలీసులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదులకు సున్నితమైన లక్ష్యంగా మారాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని, పరిపాలన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తాను లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో కోయంబత్తూరు, హైదరాబాద్‌లలో జరిగిన ఉగ్రవాద దాడులను ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. “రాష్ట్రంలో ఉగ్రవాదుల జాడలు కనిపించిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గారిని లేఖ ద్వారా కోరాను. పాలనా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఉగ్రవాద జాడలున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించాను” అని పవన్ వివరించారు. ముఖ్యంగా వలస వచ్చే వారి విషయంలో సరైన నిఘా ఉంచడం ద్వారా సంభవించబోయే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధ ంగా, తీర ప్రాంతంలో కూడా నిరంతర పర్యవేక్షణ, నిఘాను పటిష్టం చేయా ల్సిన అవసరం ఉందని ఉప ముఖ్య మంత్రి నొక్కిచెప్పారు. “గతంలో కాకినాడలో బయట వ్యక్తులు బోట్లలో వచ్చినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలను నిశితంగా గమనించాలి. పోలీసులు అజాగ్రత్తగా ఉండకు ండా అంతర్గత భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి” అని ఆయన హితవు పలికారు.ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రాష్ట్రంలో కొన్ని ఉగ్రవాద జాడలు కనిపించినట్లు తెలిసిందని, ఈ పరిణామాల దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అంతర్గత భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిజాన్ని నిర్భయంగా చెప్పడం ప్రకాశం పంతులు నైజం: మంత్రి నారా లోకేశ్



అమరావతి: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ‘ఆంధ్రకేసరి’ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రకాశం పంతులు సేవలను, ఆశయాలను ఈ సందర్భంగా లోకేశ్ స్మరించుకున్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి విశేషమైన బాటలు వేశారని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రకాశం పంతులు నిరంతరం శ్రమించారని కొనియాడారు. సమాజంలో జరిగే అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించడం, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడం టంగుటూరి ప్రకాశం పంతులు గారి సహజ లక్షణాలని లోకేశ్ కీర్తించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆంధ్ర రాష్ట్ర సాధనలోనూ ఆయన అత్యంత కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు.ప్రకాశం పంతులు గారి జీవితం, ఆయన ఆచరించిన విలువలు నేటి యువతరానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆయన నిర్దేశించిన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం: తితిదే ఈవో శ్యామలరావు



తిరుమల: తితిదే ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకున్నట్టు ఈవో శ్యామలరావు తెలిపారు. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను మీడియాకు ఆయన వెల్లడించారు.కొండపై పచ్చదనం పెంపునకు తితిదే చర్యలు మొదలు పెట్టిందన్నారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు.

ధర్మకర్తల మండలి నిర్ణయాలు

- తితిదే ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ ఏర్పాటు
- తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి తితిదేనే పేర్లు మార్చనుంది
- ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కమిటీ
- స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం
- ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం
- తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయం

# తెదేపా ‘మహానాడు’కు 19 కమిటీల ఏర్పాటు

అమరావతి: ‘మహానాడు’ నిర్వహణకు తెదేపా 19 కమిటీలను నియమించింది. పార్టీలోని ముఖ్య నేతలతో కమిటీని ఏర్పాటు చేసింది. పల్లా శ్రీనివాస్, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ..నారా లోకేశ్ నేతృత్వంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు.యనమల ఆధ్వర్యంలో తీర్మానాలు, అచ్చెన్న నేతృత్వంలో వసతి ఏర్పాటు, రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహణ, బీసీ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో భోజనాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీలో 10 నుంచి 20 మంది నేతలకు చోటు కల్పించారు. కడప వేదికగా ఈనెల 27, 28, 29 తేదీల్లో ‘మహానాడు’ నిర్వహించనున్నారు.

# గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ పదవి కూటమి వశం



విశాఖపట్నం: ఏపీలో మరో పదవి వైసీపీ చేజారింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది. విశాఖలోని 64వ డివిజన్ కు చెందిన జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోవిందరెడ్డి నాయకత్వాన్ని ఎమ్మెల్యే గణబాబు ప్రతిపాదించగా... మరో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు. వైసీపీ ఈ ఎన్నికకు దూరంగా ఉండటంతో గోవిందరెడ్డి నామినేషన్ మాత్రమే దాఖలయింది. దీంతో, గోవిందరెడ్డి డిప్యూటీ మేయర్ గా ఏకగ్రీవంగా గెలుపొందినట్టు జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. మేయర్ పదవిని ఇప్పటికే టీడీపీ చేపట్టింది. వైసీపీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై కూటమి కార్పొరేటర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో డిప్యూటీ మేయర్ ఎన్నిక తప్పనిసరి అయింది. ఈ క్రమంలో జీవీఎంసీలో కూడా వైసీపీ అధికారాన్ని కోల్పోయినట్టయింది.

# పేర్లు రాసిపెట్టుకోండి... సినిమా చూపిస్తాం

## మరోసారి వార్నింగ్ ఇచ్చిన జగన్



అమరావతి: వైసీపీ అధినేత జగన్ మరోసారి కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమయం వచ్చినప్పుడు కచ్చితంగా “సినిమా చూపిస్తాం” అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరికలు జారీ చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందని జగన్ ఆరోపించారు. “కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేసు్న్న రాజకీయాలు ఆ విధంగానే ఉన్నాయి” అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నా రని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం, వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని వదిలేస్తున్నారని విమర్శించారు.“మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమ యం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిస్తాం. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతాం. దేశం విడిచి పారిపోయినా రప్పిస్తాం” అని జగన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. రేపు కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. అన్యాయాలకు పాల్పడిన వారికి తగిన శాస్తి తప్పదని పునరుద్ఘాటించారు.

# ఎడిటోరియల్

## అమెరికా.. కన్నింగ్‌కి మారుపేరు..

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షత ప్రపంచ పటంలో అమెరికా స్థానాన్ని గణనీయంగా మార్చింది. అతని విధానాలు, ప్రసంగాలు మిత్ర రాజ్యాలను దూరం చేశాయి. ప్రత్యర్థులను ప్రోత్సహించాయి. ముఖ్యమైన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని బలహీనపరిచాయి. అమెరికా దీర్ఘకాలంగా దాని విదేశీ జోక్యాల వల్ల విమర్శలను ఎదుర్కొంటోంది. ఇప్పుడు ట్రంప్ పాలన దాన్ని మరింత స్థిరపర్చింది. ప్రస్తుతం అమెరికాను యావత్ ప్రపంచం స్వార్థ పూరితంగా చిత్రీకరిస్తోంది. సహజంగా ప్రపంచంలో అమెరికా పట్ల ఉన్న ద్వేషాన్ని ట్రంప్ పాలన మరింత విశాలం చేసింది.అమెరికాను అనూహ్యమైన, స్వార్థపూరితమైన దేశంగా, సహకారానికి విరుద్ధంగా ఉన్న దేశంగా ప్రపంచం చూస్తోంది. వాతావరణ మార్పులను తిరస్కరించడం, వాణిజ్య యుద్ధాలు, మిత్రులను వదిలేయడం వంటి ట్రంప్ విధానాలు అమెరికాను ప్రపంచానికి శత్రువుగా చూసే భయాలను నిజం చేశాయి. నమ్మకాన్ని పునరుద్ధరించడానికి కేవలం పాలన మారడం సరిపోదు. బహుళ పక్ష సహకారానికి కట్టుబడటం అవసరం.ట్రంప్ తీసుకున్న అత్యంత హానికరమైన చర్యల్లో ఒకటి బహుళ పక్ష వాదాన్ని తిరస్కరించడం. అతను పారిస్ క్లైమేట్ ఒప్పందం నుండి అమెరికాను వైదొలిగేలా చేశారు. వాతావరణ మార్పులతో పోరాడే ప్రపంచ ప్రయత్నాలను విస్మరించారు. అలాగే, ఇరాన్ అణు ఒప్పందం (జేసీపీఓఏ) నుండి బయటకు వచ్చి, మధ్యప్రాచ్యంలో అస్థిరతను పెంచారు. ఈ చర్యలు అమెరికా సామూహిక భద్రత కంటే స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందనే అభిప్రాయాన్ని ధ్రువ పరిచాయి.వాణిజ్య యుద్ధాలు కూడా ట్రంప్ శత్రుత్వ భావనకు మరొక నిదర్శనం. కెనడా, యూరోపియన్ యూనియన్, జపాన్ వంటి మిత్రదేశాలపై సుంకాలు విధించడం ద్వారా, ఈ ఆర్థిక భాగస్వాములను సహకారులుగా కాకుండా "పరాన్న జీవులులుగా" చిత్రీకరించారు. ట్రంప్ చర్యలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీసాయి. ఎత్తుకు పై ఎత్తు వేసే జిత్తుల మారితనాన్ని పెంచేలా చేశాయి. వాణిజ్యాన్ని "జీరో-సమ్" గేమ్‌గా చూడటం ద్వారా, అమె రికా నాయకత్వంపై నమ్మ కాన్ని కోల్పోయింది.ట్రంప్ అధికారవాద నాయకులతో ఉన్న సన్ని హిత సంబంధాలు అమెరికాకు కన్నింగ్ ఇమేజ్‌ను పెంచాయి. వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జాంగ్ -అన్, రొడ్రిగో డుటర్టే వంటి నాయకులను మెచ్చుకోవడం, ప్రజాస్వామ్యాలు, నియంతృత్వాల మధ్య తేడాలు లేవని సూచించింది. సిరియా నుండి అకస్మాత్తుగా సైనికులను వెనక్కి తీసుకోవడం, ఐఎస్ఐఎస్‌తో పోరాడిన కుర్దిష్ మిత్రులకు ద్రోహం చేయడం వంటివి అమెరికా వాగ్దానాలు నమ్మదగినవి కావని ప్రపం చానికి చాటింది.ట్రంప్ ప్రవర్తన, ఆయన ఇతర దేశాల నేతలను అవమానకరంగా మాట్లాడటం, ఇతర దేశాల అంతర్గత విషయాల్లో అనవసర జోక్యం, సుంకాల బెదిరింపులు.. అమెరికాపై ఉన్న గౌరవంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. అధ్యక్షుడి ప్రవర్తన అమెరికా దేశం ప్రతిష్టను పెంచేలా లేదు. ట్రంప్ విదేశీ నాయకులను ఎగతాళి చేసినప్పుడు లేదా దేశాలను బలవంతంగా ఒప్పించినప్పుడు, అమెరికా ప్రజాస్వామ్య, సహకార స్ఫూర్తిని తగ్గించినట్లు అవుతుంది. ఆయన చర్యలు "మైట్ ఈజ్ రైట్" (బలవంతుడిదే రాజ్యం) అనే ప్రమాదకర దృక్పథాన్ని సూచిస్తాయి. ఇలాంటి దృక్పథం నాగరిక లక్షణం కాదు. ఇది ఇతర దేశాలపై చెడు వ్యూహాలను అనుసరించేలా ప్రేరేపించవచ్చు. అమెరికాను "మళ్లీ గొప్పగా" చేస్తానని ట్రంప్ చెప్పడం మంచిదే. గొప్ప ఆదర్శమే అందరూ ఆ లక్ష్యాన్ని గౌరవిస్తారు. ఐతే అందుకు అనుసరించే పద్ధతులు కూడా ఆదర్శంగా ఉండాలి. అంతేకానీ విద్దూరంగా ఉండకూడదు. ఆయన చర్యలు మిత్ర దేశాలను దూరం చేసుకునే విధంగా ఉన్నాయి. ఆయన ప్రవర్తనతో అమెరికాకు శత్రువులను పెంచుతుంది. మిత్ర దేశాలు మధ్య విభజన జరుగుతుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ పట్ల అతని వైఖరి కూడా విధ్వంసకరమైనది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో (డబ్ల్యూహెచ్ఓ)కు నిధులను కత్తిరించడం అమానుషం. ఆరోగ్య విషయంలో అంతర్జాతీయ సహకారాన్ని విస్మరించడం వంటివి అతని "అమెరికా ఫస్ట్" విధానం స్వార్థ పూరిత ప్రమాదాలను బయట పెట్టాయి. దేశీయంగా, ఆఫ్రికన్ దేశాలను "చెత్త దేశాలు" అని పిలవడం, వలసదారులపై దాడి చేయడం, జాతి వివక్ష వ్యతిరేక ప్రదర్శనలను విస్మరించడం వంటి ట్రంప్ విభజనకరమైన ప్రసంగాలు అమెరికాను ఒక జాత్యహంకార, విదేశీ విరోధ శక్తిగా భావించేలా చేశాయి.ట్రంప్ తర్వాతి నాయకులు మిత్ర రాజ్యాలతో సంబంధాలను మరమ్మత్తు చేయవచ్చు, కానీ నష్టం అలాగే మిగిలిపోతుంది. అమెరికాను అనూహ్యమైన, స్వార్థపూరితమైన దేశంగా సహకారానికి విరుద్ధంగా ఉన్న దేశంగా ప్రపంచం చూసింది. వాతావరణ మార్పులను తిరస్కరించడం, వాణిజ్య యుద్ధాలు, మిత్రులను వదిలేయడం వంటి ట్రంప్ విధానాలు అమెరికాను ప్రపంచానికి శత్రువుగా చూసే భయాలను నిజం చేశాయి. నమ్మకాన్ని పునరుద్ధరించడానికి కేవలం పాలన మారడం సరిపోదు. బహుళపక్ష సహకారానికి కట్టుబడటం అవసరం. ప్రపంచాన్ని శాసించే గౌరవం, అధికారం కేవలం ధనం లేదా ఆయుధాలతో రాదు, పరస్పర గౌరవం, సహకారం , మర్యాద ద్వారా లభిస్తుంది. ట్రంప్ నిరంతరం ఈ లక్ష్యాలను, విలువలను దెబ్బతీశారు. అమెరికా తన గౌరవాన్ని పునరుద్ధరించాలి అంటే, విభజన, ఆధిపత్య వైఖరిని వదిలి, పరస్పర గౌరవం, సమన్వయంతో కూడిన దౌత్యాన్ని అనుసరించాలి.

## ఏపీలో అక్కడ వందేభారత్ రైళ్ల మెయింటెనెన్స్ డిపో.. ఆ ప్రాంతానికి మహర్దశ

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు శుభవార్త! విజయవాడలో అత్యాధునిక వందేభారత్ రైళ్ల మెయింటెనెన్స్ డిపో తుది దశకు చేరుకుంది. త్వరలోనే ప్రారంభం కానున్న ఈ డిపో మిల్క్ ఫ్యాక్టరీ దగ్గర, ఫ్లై ఓవర్ పక్కన రైల్వే యార్డుకు సమీపంలో ఉంది. దీనితో వందేభారత్ రైళ్లకు ప్రత్యేకంగా మెయింటెనెన్స్ చేయడం సులభమవుతుంది. ప్రస్తుతం మూడు వందేభారత్ రైళ్లు విజయవాడ మీదుగా నడుస్తుండగా, ఈ డిపో అందుబాటులోకి వస్తే నిర్వహణ మరింత మెరుగుపడుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన వందేభారత్ రైళ్ల మెయింటెనెన్స్ డిపో ఏర్పాటవుతోంది. విజయవాడలో వందేభారత్ రైళ్లకు సంబంధించిన డిపో ఏర్పాటు చేస్తుండగా.. ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలోనే ఈ డిపో ప్రారంభించేందేకు సిద్ధమవుతున్నారు. విజయవాడలో వందేభారత్ రైళ్లకు ప్రత్యేకంగా మెయింటెనెన్స్ డిపోను ఏర్పాటు చేస్తున్నారు. ఇది మిల్క్ ఫ్యాక్టరీ దగ్గర, ఫ్లై ఓవర్ పక్కన రైల్వే యార్డుకు దగ్గరగా ఉంది. ఇక్కడ మెట్రో రైళ్లు రావడానికి కూడా ట్రాక్‌లను సిద్ధం చేశారు. మెకానిక్‌లు నడవడానికి వీలుగా ట్రాక్స్ వెంబడి కాంక్రీట్ స్లాబ్స్ వేశారు. ప్రస్తుతం విజయవాడ - చెన్నై వందేభారత్ రైలుకు విజయవాడలోనే మెయింటెనెన్స్ చేస్తున్నారు. కోచింగ్ డిపోలో ఈ పనులు జరుగుతున్నాయి. డిపో అందుబాటులోకి వచ్చాక, వందేభారత్ రైళ్లకు ఇక్కడే ప్రత్యేకంగా మెయింటెనెన్స్ చేస్తారు. మెయింటెనెన్స్ చార్ట్ ప్రకారం రైలును ప్రయాణానికి సిద్ధం చేస్తారు. ఏవైనా రిపేర్లు ఉంటే ఇక్కడే చేస్తారు.వందేభారత్ మెయింటెనెన్స్ కోసం పక్కనే ఒక పరిపాలనా భవనాన్ని కూడా నిర్మించారు. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు పనిచేస్తారు. నీటి సరఫరా కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ లో వందేభారత్ రైళ్లను తయారు చేస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరిన్ని వందేభారత్ రైళ్లు విజయవాడ మీదుగా నడిచే అవకాశం ఉంది. రైల్వే బోర్డు ఈ డిపో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వాస్తవానికి విజయవాడ మీదుగా ప్రస్తుతం మూడు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. సికింద్రాబాద్ - విశాఖపట్నం, విజయవాడ - చెన్నై, తిరుపతి - విజయవాడ మధ్య ఈ రైళ్లు తిరుగుతున్నాయి. దేశంలోనే ఇది రెండో అతిపెద్ద రైల్వే జంక్షన్ కావడంతో ఇక్కడ మెయింటెనెన్స్ స్టేషన్ అవసరం అని భావించారు. అందుకే ఈ డిపోను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

## తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ లో మాత్రమే వేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 20 : నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖల పరిధిలో నిర్వహించే ఆపరేషన్ మరియు నిర్వహణ పనులను తనిఖీ చేసి అధికారులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పలుసూచనలు చేశారు. జిల్లాలో నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మత్తుల పనులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలుత జిల్లెలమూడి గ్రామంలోని నల్లమడ వాగులో కోతకు గురైన కరకట్ట ప్రాంతాన్ని వారు సందర్శించారు. నల్లమడ వాగులో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని, వాగు విస్తీర్ణం పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. నల్లమడ వాగు విస్తీర్ణతకు కావలసిన భూమి కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని బాపట్ల, రెవెన్యూ డివిజన్ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాకు నీటి సరఫరా చేసే పి టి ఛానల్ ను వారు తనిఖీ చేశారు. ఛానల్ నుండి నీటి సరఫరా నిలువుదల చేయడం వలన ఛానల్లోని ఇసుక మేటలను తొలగించాలని ఆయన అధికారులకు తెలిపారు. బాపట్ల కు చెందిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోని పూడికలను తొలగించి, ట్యాంక్ యొక్క విస్తీర్ణాన్ని పెంచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలన్నారు. దానికి సంబంధించి ప్రతిపాదన తయారు చేయాలని నీటిపారుదల శాఖ ఎస్.ఈ కి జిల్లా కలెక్టర్ సూచించారు. బాపట్లకు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి నీటి సరఫరాను 35 రోజులు నుండి 60 రోజులకు పెంచాలన్నారు. తదుపరి నరసాయంపాలెంలోని చెరుకూరు ట్యాంక్ చానల్లోని గుర్రపుటెక్క, తూటుకాడ తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు ప్రారంభించారు. నర్సాయపాలెం పంచాయితీ ప్రజలు వారి పంచాయితీలోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీలో చెత్త సేకరణ విషయమై వారు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నర్సాయపాలెం పంచాయతీ సెక్రెటరీ రాజును జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ విషయమై ప్రశ్నించారు. ప్రతి ఇంటిలో తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి చెత్తను సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో పడేవేయాలని, ఎక్కడపడితే అక్కడ పడవేసినట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఇంట్లోనే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి అందించుటకు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సేకరించిన చెత్తను సమాధుల్లో పడవేయటకు గల కారణాలపై పంచాయతీ సెక్రెటరీని ఆయన ఆరా తీశారు. పంచాయతీకి ఎస్ డబ్ల్యు పిసి ల్యాండ్ కొరకు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ సెక్రటరీకి సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు నల్లమడ వాగు లాకులను పరిశీలించారు. నల్లమడ వాగు లాకుల గురించిన వివరాలను నీటిపారుల శాఖ ఎస్.ఈ ని అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు అక్కడ



మొక్కలు నాటారు. నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖలో మంజూరైన పనులన్నింటినీ ఏకకాలంలో యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన కాలంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటరత్నం, డ్రైనేజీ శాఖ ఈ. ఈ మురళీకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ సలీమా, నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 20 : ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలు మరింత పెరగాలి, ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఇసుక రేవుల వద్ద అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేని వాహనాలు రేవు నుంచి బయటకు వెళ్లరాదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూన్ నెల నుంచి ఇసుక తవ్వకాల నిషేధం అమలులోకి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రేవు నుంచి వాహనాలు వెళ్లే రహదారులను తొలగించాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేయాలన్నారు. ఆ వాహనాలను వెంటనే విడిచిపెట్టకుండా భారీగా జరిమానాలు విధించాలన్నారు. మరోసారి అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 2021 నుంచి 2024 సంవత్సరం వరకు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఏపీసాక్ నివేదిక ఆధారంగా జెపి వెంచర్స్ ఏజెన్సీకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.



## పొగాకు బోర్డు చైర్మన్‌తో భేటీ అయిన ఎమ్మెల్యే ఏలూరి

- మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేయండి
- పొగాకు వాణిజ్యం వివరాలపై సుదీర్ఘ చర్చ
- నల్లబర్లీ పై ప్రభుత్వానికి నివేదిక అందించిన ఎమ్మెల్యే ఏలూరి
- రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవాలి

రాయల్ జర్నలిజం(పర్చూరు) మే 20 : టొబాకో బోర్డ్ చైర్మన్ సిహెచ్ యశ్వంత్ తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంపై ఎమ్మెల్యే ఏలూరి ఇటీవల కాలంలో ప్రభుత్వానికి రైతాంగ సమస్యలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు,వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో భేటీ నిర్వహించి పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అయినా పొగాకు కంపెనీలు పంట కొనుగోలు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి పట్టు వదలని విక్రమార్కుడిలా పొగాకు కంపెనీలపై ప్రభుత్వంతో వివిధ మార్గాల ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నారు. పొగాకు సమస్యపై ఎమ్మెల్యే ఏలూరి రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇదే అంశంపై మంత్రుల క్యాబినెట్ సమావేశంలో పంటలు కొనుగోలుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు చైర్మన్ తో భేటీ నిర్వహించారు. పంట ఉత్పత్తులకు సంబంధించి కీలక నివేదికను అందజేయడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు, వాటి కెపాసిటీ, గతంలో మార్కెట్ ఎక్స్పోర్ట్, ఆయా కంపెనీలు, వాణిజ్యానికి సంబంధించిన ఏదో విషయాలపై నిశితంగా చర్చించారు. పొగాకు బోర్డు ఎన్నో ఏళ్లుగా ఉన్న డేటాను ఎమ్మెల్యే ఏలూరి తీసుకున్నారు. దీనితోపాటు ఎమ్మెల్యే ఏలూరి వద్ద ఉన్న నివేదికను ప్రభుత్వానికి అందజేశారు.



**మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేయాలి... ఎమ్మెల్యే ఏలూరి**

మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. క్యాబినెట్ కమిటీ సమావేశంలో పొగాకు కొనుగోలు కు సంబంధించి కంపెనీలకు కొంత సమయం ఇచ్చి చూద్దామని, తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# సమున్నత ఆశయం...తెలుగుదేశం లక్ష్యం

- ఎన్టీఆర్ సంక్షేమం..చంద్రబాబు అభివృద్ధికి దిక్సూచిలు
- ఎన్టీఆర్ వారసత్వం లోకేష్ తో సాధ్యం
- దేశానికి సుపరిచితం చంద్రబాబు ప్రఖ్యాతలు
- అదరని బెదరని గుండె మన కార్యకర్తల సొంతం
- కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్
- వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు
- అన్నదాతలకు అండగా నిలుస్తా
- వైసీపీ పాలనలో 200 మందిపై అక్రమ కేసులు
- ఫామ్ 7 అక్రమార్కులని వదిలేది లేదు
- అభివృద్ధిలో పర్చూరు అగ్రగామిగా నిలుస్తుంది
- మీ నమ్మకం... విశ్వాసం... నిలబెడతా
- హ్యాట్రిక్ విజయం అందించిన మీకు కృతజ్ఞతలు
- మీ ప్రేమ అభిమానానికి నిదర్శనం 24 వేల మెజారిటీ
- పర్చూరు మహా"నాడు"సంబురంలో ఎమ్మెల్యే ఏలూరి





రాయల్ జర్నలిజం(పర్చూరు)మే 20 : సమున్నత ఆశయంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహర్నిశలు మహా ఆశయంతో ముందుకు సాగుతున్నారని,మహానాడు అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక పండుగని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం పర్చూరు నియోజకవర్గ మహానాడు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. సమాజానికి ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి కి రూపం ఇచ్చారని ఎన్టీఆర్ చంద్రబాబు అభివృద్ధికి సంక్షేమానికి దిక్సూచిలు అన్నారు.ఎన్టీఆర్ వారసత్వం ఆయన దీవెనలతో మంత్రి లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి బాగోగులు చూస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తర్వాతదేశానికి సుపరిచితం,పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు.అదరని బెదరని గుండె మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతం అన్నారు.కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు.అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు.వైసీపీ పాలనలో నాతో సహా పరచూరు నియోజకవర్గంలో 200 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారని పేర్కొన్నారు. ఫామ్ 7 అక్రమార్కులని వదిలేది లేదన్నారు. అభివృద్ధిలో పర్చూరు అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అన్నదాతలకు ఏ సమస్య రాకుండా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మీ నమ్మకం... విశ్వాసం... నిలబెడతానని.... మీరు నాపై చూపిన అభిమానం మరువలేనిది అన్నారు. దానికి నిదర్శనమే హ్యాట్రిక్ విజయం అందించడమని పేర్కొన్నారు. మీ ప్రేమ అభిమానానికి నిదర్శనం 24 వేల మెజారిటీ రావడం అన్నారు. రెట్టించిన ఉత్సాహంతో బాధ్యతగా పనిచేసి నియోజకవర్గాన్ని అగరగామిగా నిలుపుతానన్నారు.టీడీపీ అంటే అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదం అన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అదే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే.. సీఎం చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ పటిష్టంగా ఉందని,పర్చూరు నియోజకవర్గంలో 59 వేల మంది కి పైగా సభ్యత్వం తీసుకున్నరని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేని వన్నారు.దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క టీడీపీకే సొంతం అన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి సంక్షేమాన్ని నిరంతరం కొనసాగించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తే.. జగన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దోచేయాలని చూస్తారని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం సేవలందించేందుకు ప్రభుత్వం వినూత్న రీతిలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. సిట్ విచారణతో జగన్ రెడ్డి గుండెల్లో గుబులు మొదలైందని ,అధికారం అండతో జగన్ రెడ్డి వేల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో ప్రపంచం విస్తుపోయేలా మద్యం కుంభకోణం జరిగిందన్నారు. సంస్థాగత నిర్మాణమే టీడీపీ అసలైన బలం అని,కుటుంబ సాధికార సమితుల నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. 2029 ఎన్నికల్లో కుటుంబ సాధికార సమితుల ప్రభంజనం చూస్తామన్నారు. రాష్ట్రంలో సామాజిక విప్లవం టీడీపీతోనే సాకారమైందన్నారు. చరిత్ర తిరగ రాసేలా కడప మహానాడును విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.గ్రామాలలో గత ఐదు సంవత్సరాలలో వై,సిపి పాలనలో చేయలేని అభివృద్ధిని,కూటమి ప్రభుత్వం 11నెలల్లో చేసి చూపించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్ర వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో అన్ని వ్యవస్థలు గాడి తప్పాయన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవస్థలు అన్నింటినీ గాడిలో పెట్టామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి పున ప్రారంభం చేశామన్నారు.పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్రానికి పూర్వ వైభవం రానుందన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మించిందన్నారు.

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు**

సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అభివృద్ధిని అందించిన పార్టీ అని గుర్తు చేశారు. టీడీపీకి కార్యకర్తలే బలమైన పునాదులు అన్నారు.తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. రాక్షస పాలనాంతంతో ఆంధ్ర రాష్ట్రానికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

**మహానాడు తీర్మానాలు....**

1,రాష్ట్రంలో అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలో బర్లీ పొగాకు సాగు చేశారు. నల్లబర్లీ 65 మిలియన్ల పంట దిగుబడి వచ్చింది. గత ఏడాది క్వింటాళ్ల రూ.20 వేల నుంచి రూ.22 వేల ధర పలికింది. కానీ ఈ ఏడాది క్వింటాళ్లకు రూ 7 వేల నుంచి రూ.8 వేలకు కొనుగోలు చేస్తున్నారు. 1000 కోట్ల విలువైన పొగాకు రైతుల వద్ద నిల్వ ఉంది. దీంతో రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తక్షణమే మార్క్ఫెడ్ ద్వారా పంట కొనుగోలు చేసి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటాం.

2, పర్చూరు నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం

3.మోటుపల్లి సముద్ర తీర ప్రాంతం షిప్ మేకింగ్ యూనిట్, గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు ఏర్పాటు అనుకూలంగా ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉపాధి లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఈ రెండు పరిశ్రమంలో ఏర్పాటుకు కృషి చేస్తా...

4.బకింగ్ హామ్ కెనాల్: బ్రిటిష్ కాలంలో బకింగ్ హామ్ కెనాల్ ద్వారా రవాణా వ్యవస్థను కొనసాగించారు. ఇక్కడి నుంచి ఇంగ్లాండుకు సుగంధ ద్రవ్యాలు, గుర్రాల వాణిజ్య ఎగుమతులు చేశారు. ఈ కెనాల్ అభివృద్ధి చేస్తే సులభ రవాణా, అత్యధిక శాతం ఖర్చులు తగ్గుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం..

5. ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు పట్టణాలలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఆటోనగర్ ఏర్పాటు ఆవశ్యకత ఉంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన యువత చిన్నచిన్న వృత్తులపై ఆధారపడి జీవన సాగిస్తున్నారు. కావున ఆటోనగర్ ఏర్పాటు చేసేలా కృషి చేస్తాం

6. రెవిన్యూ : నూతన రెవిన్యూ డివిజన్ గా పర్చూరు లేదా మార్టూరులో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం

7. నియోజకవర్గంలో అంగన్వాడి భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. 188 కొత్త బిల్డింగులు నిర్మాణం అసంపూర్తిగా ఉన్న 36 భవనాలను పూర్తిచేసేలా చర్యలు చేపడతాం

8. డ్రైనేజీ: కృష్ణ వెస్టన్ డెల్టా పరిధిలోని వరద కాలువల అభివృద్ధి పనులు ,పెండింగ్ నిధులు విడుదల చేసేందుకు కృషి చేస్తాం

9.లిఫ్టుల పునరుద్ధరణ: వ్యవసాయ ఆధారిత నియోజకవర్గమైన పర్చూరులో తీవ్ర వర్షాభావ పరిస్థితులు కారణంగా నీటి కొరత కారణంగా పంటలు సరిగా పండక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 32 ప్రభుత్వ ఎత్తిపోత పథకాలు నిర్విరామంగా రైతులకు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ లిఫ్ట్ లు వైసీపీ ప్రభుత్వంలో నిరాదరణ గురయ్యాయి. ఈ పథకాలను ఆధునికరించి, నూతన లిఫ్టుల ఏర్పాటుకు కృషి చేస్తాం

11. నియోజవర్గంలో చివరి భూములకు సాగు నీరందించేలా పెండింగ్ లో ఉన్న నాగార్జునసాగర్ కాలువల ఆధునికరణ, మరమ్మత్తులకు చర్యలు చేపడతాం...

12. పర్చూరు నియోజకవర్గ వరప్రదాయని ప్రజల దశాబ్దాల కల గుంటూరు ఛానల్ పొడిగింపునకు భూసేకరణ వేగవంతం చేసి రైతాంగానికి అండగా నిలుస్తాం..

13.పర్చూరు నియోజకవర్గంలో నూతన డీఎస్పీ కార్యాలయం, పోలీస్ సర్కిల్స్ ను వికేంద్రీకరణ చేసి అన్ని పోలీస్ స్టేషన్లకు సొంత భవనాలు మరియు వాహనాలు ఏర్పాటుకు , మార్టూరులో పోలీస్ క్వార్టర్స్ ఆధునికరణ చేపడతాం.

14. మెడికల్ %డ% హెల్త్: పర్చూరు మరియు మార్టూరు పట్టణాలలో ఉన్న %జఒజ% లు 100 పడకల ఆస్పత్రులుగా కి అప్ గ్రేడేషన్ కు కృషి

15. ఇంకొల్లు బస్ డిపో నిర్మాణానికి 30 ఏళ్ల క్రితమే ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించి శంకుస్థాపన చేశారు. ఏళ్ళు గడుస్తున్న ఎలాంటి పురోగతి లేదు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఇంకొల్లులో డిపో ఏర్పాటుకు చర్యలు చేపడతాం

16. వ్యవసాయ ఆధారితమైన పర్చూరు నియోజకవర్గంలో మూడు వ్యవసాయం మార్కెట్ల ఆవశ్యకత ఉంది. పర్చూరు , కారంచేడు, మార్టూరు , యద్దనపూడి, ఇంకొల్లు ,చిన్నగంజాం, మండలాలకు మూడు వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుని గోడౌన్స్ అభివృద్ధికి కృషి చేస్తా

17 .ఇంకొల్లు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం స్థల పరిశీలన పూర్తి చేశాం...

18 .మినీ స్టేడియం: చిన్నగంజాం, మార్టూరు, ఇంకొల్లు, యద్దనపూడి మండల కేంద్రాలలో క్రీడాభివృద్ధికి మినీ స్టేడియాలు మంజూరు చేయాలని కోరుతున్నాను.

19.నియోజకవర్గంలో ఆక్వా కల్చర్ సాగు అత్యధికంగా ఉందని ఆస్ట్రేలియా ఇండియాకు మధ్య ఆక్వా జోన్ ఏర్పాటు చేసి వాణిజ్యం అభివృద్ధికి చర్యలు చేపట్టేలా కృషి చేస్తాం.

20.PR గ్రావెల్ రోడ్స్: గ్రామాలలో పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్ల మరమత్తులకు నిధులు మంజూరు చేసి రైతాంగానికి అండగా నిలుస్తాం

21.వెల్ఫేర్: నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాలలో అంబేద్కర్ భవనాల నిర్మాణాన్ని కృషి చేస్తా

22.మైనారిటీ: నియోజకవర్గంలోని మైనారిటీలకు నూతన షాది ఖానాలు, ఈద్గాలు, కమ్యూనిటీ హాల్స్, బరియల్ గ్రౌండ్స్ , ఆధునికరణకు చర్యలు తీసుకుంటాం...

ఈ మహానాడులో రాష్ట్ర కార్యదర్శులు దేవతోటి నాగరాజు, పర్చూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజీ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు నల్లపునేని రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, షేక్ శంషుద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి, పోద వీరయ్య, బాపట్ల పార్లమెంటు నాయకులు ఆదినారాయణ, సీతయ్య, జమాలుద్దీన్, బత్తుల శ్రీనివాసరావు, యాద్దనపుడి జడ్పిటిసి లక్ష్మీనారాయణమ్మ, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ రజాక్, నక్కల రాఘవ, బేతపూడి సురేష్, ఫరూక్, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాంధ్రను విజయవంతం చేయాలి

**విజయనగరం:**

జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుండే యోగా పై పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంయుక్త కలెక్ట మరియు యోగ జిల్లా నోడల్ అధికారి సేతు మాధవన్ తెలిపారు. జూన్ 21 న ప్రధాని మోడీ విశాఖపట్నం లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం లైవ్ ద్వారా ప్రసారం జరుగుతుందని, ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తూ యోగా చేసేలా ఏర్పాట్లను గావించాలని అధికారులకు ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ నుండి మండల అధికారులు , గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జేసి పలు సూచనలను జారీ చేసారు. ఈ నెల 21 నుండి కాంపెయిన్ ప్రారంభం అవుతుందని, యోగా చేయడం పై ప్రజలలో చైతన్యం కలిగించి, ప్రతి ఒక్కరూ యోగాభ్యసనం లో పాల్గొనేలా చేయాలనీ తెలిపారు. ముందుగా మండలానికి ఇద్దరేసి యోగా శిక్షకులను గుర్తించి వారి ద్వారా టి ఓ టి లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, టి.ఓ.టి ల ద్వారా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. టి ఓ టి కోసం ప్రతి గ్రామం, వార్డ్ నుండి ఒకరు చొప్పున ఎంపిక చేసి ఎం.పి.డి.ఓ , మున్సిపల్ కమీషనర్లు వారి వివరాలను పంపాలని తెలిపారు. ఈ నెల 22 నుండి 27 వరకు వరకు టి ఓ టి శిక్షణ ఉంటుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లకు 5 రోజులు చొప్పున , యోగా నేర్చుకునే వారికీ 3 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, వీరందరికీ యోగా పూర్తి చేసినట్లు సర్టిఫికేట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జూన్ 16 నుండి 19 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరూ తప్పక యోగాభ్యాసన చేయాలనీ తెలిపారు. జూన్ 16 న ఫ్యామిలీ యోగా పేరుతో 4 తరాల కుటుంబ సభ్యులంతా పాల్గొనేల చూడాలని, 17 న సీనియర్ సిటిజన్స్ కోసం స్పెషల్ యోగా కార్యక్రమాలు ఉంటాయని, 18, 19 తేదీలలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీ లు ఈ కార్యక్రమాలను ఆయా స్థాయిలలో నిర్వహిస్తారని తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు , నియోజక వర్గం ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 21 న ఉదయం 7 గంటలకు రాజీవ్ క్రీడా ప్రాంగణం నందు కర్టెన్ రైజర్ కార్యక్రమం జరుగుతుందని, విద్యార్థులు, యువత, మహిళలు, అధికారులంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. సందేహాలకు, సలహాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న జిల్లా అయుష్ అధికారి డా. వర ప్రసాద్ ఫోన్ నెంబర్ 98491 67238 కు సంప్రదించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, అయుష్ వైద్యులు డా.వర ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, జిల్లా విద్యా అధికారి మాణిక్యం నాయుడు, డి.ఎస్.ఓ మధు సుధన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు, డి.ఎస్.డి.ఓ , మెప్మ పి.డి. తదితరులు పాల్గొన్నారు.

# 8వ క్లాస్ నుంచే పోటీ పరీక్షలకు శిక్షణ..



హైదరాబాద్: కేంద్ర నిబంధనలు ఉల్లంఘిస్తూ తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు 8వ తరగతి నుంచే ఐఐటీ, నీట్ కోచింగ్ ఇస్తున్నాయి. 'బడి బాట' ప్రత్యేక కార్యక్రమం ద్వారా దీనిని ప్రచారం చేస్తున్నారు. టీజీఎస్‌డబ్ల్యుఆర్ సంస్థలు కూడా థర్డ్-పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పేద విద్యార్థులకు ఉపయోగకరమని కొందరంటే.. చిన్న వయసులో ఒత్తిడి పెంచడమేంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సైతం సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం.. 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థులను కోచింగ్ సెంటర్‌లలో చేర్చుకోవడం నిషేధం. పదో తరగతి పూర్తి చేసిన తర్వాత మాత్రమే కోచింగ్ కోసం నమోదు చేసుకో వడానికి అర్హులు. ఈ నిబంధనలు విద్యార్థుల మానసిక శ్రేయస్సును పరిరక్షించడం, వారిపై ఒత్తిడిని తగ్గించడం లక్ష్యంగా రూపొందించారు. అయితే కేంద్రం నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్పొరేట్ పాఠశాలలు 16 ఏళ్లలోపు విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ ఇస్తున్నాయి. ఇప్పుడు ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా ఇదే బాటలో నడుస్తున్నాయి. 8వ తరగతి నుంచే ఐఐటీ, ఈఏపీసెట్, నీట్ వంటి పరీక్షలకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాయి.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జయశంకర్ బడి బాట' కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణను ప్రచారం చేస్తూ కొత్త ప్రవేశాలను ఆకర్షించడానికి ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ పాఠశాలల మాదిరిగానే కోచింగ్‌ను ఒక సాధనంగా ఉపయోగిస్తున్నాయి. 9, 10, 11, 12 తరగతి విద్యార్థులకు ఐఐటీ, నీట్, జేఈఈ కోచింగ్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని జయశంకర్ బడి బాట కార్యక్రమంలో విడుదల చేసిన మార్గదర్శకాల్లో అధికారులు పేర్కొన్నారు.ఇదే కాకుండా.. తెలంగాణ సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల సొసైటీ ఇటీవల విద్యార్థులకు ఇతర శిక్షణతో పాటు పోటీ పరీక్షల శిక్షణను అందించడానికి ఒక థర్డ్-పార్టీతో ఒప్పందం కుదుర్చుకుంది. 2025-26 నుండి 9వ క్లాస్ టీజీఎస్‌డబ్ల్యుఆర్ సంస్థలలో 8వ తరగతి నుంచి ఫౌండేషన్ కోర్సులు అందించనున్నాయి. ఈ ఐదు సంవత్సరాల ఇండక్షన్ కోర్సు ద్వారా.. ఐఐటీలలో 500 సీట్లు, ఎంబీబీఎస్‌లలో 600 సీట్లు సాధించడమే లక్ష్యమని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.సర్కార్ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే పేద పిల్లలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని కొందరు అంటుండగా.. చిన్న వయసులోనే కోచింగ్ ఇవ్వటం వల్ల పిల్లలపై ఒత్తిడి పెరుగుతుందని.. ఇది సరికాదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ బడుల్లో కోచింగ్, ఫౌండేషన్ క్లాసులను ఉపాధ్యాయులు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే తమపై పనిభారం ఎక్కువగా ఉందని.. ఇప్పుడు ఇతర ప్రోగామ్స్ వల్ల అది మరింతగా పెరుగుతుందని అంటున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రుల నుంచే వ్యతిరేకత రావాలని అంటున్నారు.పిల్లలపై చిన్న వయస్సులోనే కోచింగ్ పేరుతో ఒత్తిడి పెంచటంపై తల్లిదండ్రులు కూడా సంతోషంగా లేరు. ప్రైవేట్ స్కూల్స్‌ను ఆపకుండా.. ప్రభుత్వమే కోచింగ్ క్లాసులు మొదలుపెట్టడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. 'ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలు ఉల్లంఘించకుండా ఆపాల్సింది పోయి.. ప్రభుత్వమే కోచింగ్ క్లాసులు మొదలుపెట్టింది. ర్యాంకులు చూపిస్తూ అడ్మిషన్లు పొందే కార్పొరేట్ కాలేజీలకు, దీనికి తేడా ఏముంది? ఇది వెంటనే ఆపాలి' అని హైదరాబాద్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ సాయినాథ్ అన్నారు. కాగా, దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# హైడ్రాకు మహిళ ఫిర్యాదు.. 'స్మశానాన్ని కూడా వదల్లేదు సార్..అమ్మేశారు'

హైదరాబాద్: నగరంలో భూకబ్జాలను అరికట్టేందుకు రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసిన హైడ్రాకు ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. తాజాగా ఓ మహిళ.. తమ ఇంటి సమీపంలోని స్మశానాన్ని అమ్మేశారంటూ ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం సంచలనంగా మారింది. అంతేకాకుండా రోడ్లను ఆక్రమించి షాపులు పెట్టడం, ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన భూమిని కబ్జా చేయడం వంటి పలు ఫిర్యాదులు హైడ్రా ప్రజావాణిలో వెల్లువెత్తాయి. వచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నగరంలో ఎక్కడైనా ఖాళీ జాగా కనిపిస్తే చాలు భూబకాసురులు ఆగరు. వెంటనే రంగంలోకి దిగి దాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తారు. ఎవరైనా అడ్డుకుంటే.. భయపెట్టి, బెదిరించి వారి నోరు మూయిస్తారు. ఆఖరికి ప్రభుత్వ భూములు, చెరువులను కూడా వదలడం లేదు. ఈ క్రమంలో భూబకాసురుల పని పట్టడమే కాక.. ఆక్రమణల తొలగింపు కోసం రేవంత్ సర్కార్ హైడ్రా వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో హైడ్రా దూసుకుపోతుంది. ఆక్రమణలు, భూకబ్జాలకు పాల్పడిన వారు ఎవరైనా వదలడం లేదు. ఆక్రమణదారుల ందరకీ బుల్డోజర్ మార్క్ ట్రీట్మెంట్ ఇస్తూ.. నగరవాసుల నమ్మకాన్ని చూరగొంది.దీంతో హైడ్రాకు ఫిర్యాదు చేస్తే ఎన్నో ఏళ్ల సమస్య సైతం పరిష్కారమవుతుందని జనాలు నమ్ముతున్నారు. దీంతో నగరవాసులు పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాపై ఫిర్యాదులు చేస్తున్నారు. దీనిలో భాగంగా తాజాగా ఓ మహిళ.. స్మశానాన్ని అమ్మేశారంటూ హైడ్రాకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. ఆ వివరాలు..ఆక్రమణలు, కబ్జాల వంటి వాటిపై ఫిర్యాదులు స్వీకరించడం కోసం సోమవారం నాడు హైడ్రా ప్రజావాణి నిర్వహించింది. దీనికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాల స్థలాల కబ్జాపై ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రజావాణిలో భూకబ్జాలపై 59 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో ఒకటి మాత్రం కాస్త ఆసక్తికరంగా ఉంది. అదే స్మశానవాటిక అమ్మకం.ఉస్మానియా విశ్వవిద్యాలయం సమీపంలోని ఓయూ కాలనీలో ఓప్రైవేట్ వ్యక్తి ఎవీణూ లేఔట్ మార్చి.. ప్లాట్ నలువైపుల మూసివేయడం తోపాటు రహదారి పక్కనే ఉన్నస్మశానాన్ని అమ్మేశారంటూ ఓ మహిళ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేసింది. ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన రంగనాథ్.. వెంటనే పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని.. రేపు కార్యాలయానికి పిలిపించి విచారిస్తామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.

**59 ఫిర్యాదులు..**

హైడ్రా ప్రజావాణికి సోమవారం 59 ఫిర్యాదులు అందాయి. వాటిల్లో 70 శాతం సామాజిక ఫిర్యాదులే ఉండటం గమనార్హం. టోలిచౌకి హకీంపేటలో బాబా హోటల్ వద్ద రోడ్డును ఆక్రమించి షాపు పెట్టేశారంటూ ఆ చుట్టుపక్కల ప్రాంత వాసులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అలానే కుత్బు ల్లాపూర్ మండలం గాజులరామారంలో ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన భూమిని కబ్జా చేస్తున్నారని కొందరు ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు స్వీకరించిన హైడ్రా అధికారులు సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

# తెలంగాణ రాజ్‌భవన్‌లో చోరీ.. వాటిని తీసుకెళ్లి ఏం చేసుకుంటావ్, నిందితుడి అరెస్ట్



హైదరాబాద్: తెలంగాణ గవర్నర్ నివాసం రాజ్‌భవన్‌లో హార్డ్ డిస్కల చోరీ కలకలం రేపింది. సుధర్మ భవన్ నుండి నాలుగు హార్డ్ డిస్కలు మాయమయ్యాయి. సీసీటీవీ ఫుటేజీల ద్వారా గుర్తించిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంప్యూటర్ ఇంజినీర్ శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. ఈ చోరీ వెనుక అసలు కారణం ఏంటి? హార్డ్ డిస్కలలోని సమాచారం ఏమిటి? ఈ దొంగతనానికి ఎవరైనా సహకరించారా అనే ప్రశ్నలు ఇప్పుడు అందరిలోనూ మెదులుతున్నాయి.తెలంగాణ గవర్నర్ నివాసమైన రాజ్‌భవన్‌లో చోరీ ఘటన కలకలం రేపింది. హైదరాబాద్‌లో ఉన్న రాజభవన్‌లో ఉన్న సుధర్మ భవన్‌లోని నాలుగు హార్డ్ డిస్కులు చోరీ అయ్యాయి. ఈ విషయాన్ని సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించిన రాజ్‌భవన్ అధికారులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజినీర్ శ్రీనివాస్ చోరీకి పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు తెలుస్తోంది .ఈ నెల 14న చోరీ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.. హెల్మెట్ ధరించి కంప్యూటర్ రూమ్‌లోకి వచ్చి ఈ దొంగతనం చేసినట్లు తెలుస్తోంది. రాజ్‌భవన్‌లోని సుధర్మ భవన్‌లో మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్‌లోకి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. అసలు ఈ హార్డ్ డిస్కలను శ్రీనివాస్ ఎందుకు చోరీ చేశాడు.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఆ హార్డ్ డిస్కలలో కీలకమైన సమాచారం, ముఖ్యమైన ఫైల్స్ ఉన్నట్లు తెలుస్తోంది. నిత్యం హై సెక్యూరిటీతో, సీసీ కెమెరాల నిఘాలో ఉండే రాజ్‌భవన్‌లో చోరీ జరగడం సంచలనంగా మారింది. ఈ దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.చేనేత రంగ సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పంపించినట్లు బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ తెలిపారు, చేనేత రంగానికి బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వ, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తగ్గడం, కార్మికులకు వస్త్రాల తయారీ ఖర్చులు పెరగడం, ఇతర ఇబ్బందులపై బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాశ్ నివేదికను రూపొందించారని, సమస్యల పరిష్కారం కోసం ప్రతిపాదనలను సూచించారని తెలిపారు.మానవతా దృక్పథంతో సమ్మె కాలానికి వేతనం ఇవ్వాలంటూ ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఒప్పంద సహాయ ఆచార్యుల సంఘం నాయకులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలంటూ గతంలో 11 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వర్సిటీల్లో ఒప్పంద సహాయ ఆచార్యులు సమ్మె చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో విధులకు హాజరు కాలేదంటూ వీసీలు తమ వేతనాల్లో కోత విధించారని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని సంఘం నాయకులు తెలిపారు.

# పెళ్లి విందుకు వెళ్లొస్తుండగా యాక్సిడెంట్.. లారీని ఢీకొన్న బస్సు, స్పాట్‌లోనే నలుగురు మృతి

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా రంగాపూర్ వద్ద జాతీయ రహదారి 163పై ఇవాళ తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు స్పాట్‌లోనే మృతి చెందారు. పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు చనిపోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు షాబాద్ మండలం చందనవెల్లికి చెందినవారిగా గుర్తించారు.వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారి 163పై ఇవాళ తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో నలుగురు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా.. పరిస్థితి విషమంగా ఉంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన బాలమ్మ (60), హేమలత (30), మల్లేష్ (26), సందీప్ (28)గా పోలీసులు గుర్తించారు. క్షతగాత్రులను వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందనవెల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు మంగళవారం రాత్రి పరిగిలో జరిగిన డిన్నర్ ముగించుకుని సుమారు 50 మందితో కలిసి ట్రావెల్స్ బస్సులో తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. అర్ధరాత్రి దాటిన తర్వాత 1:30 గంటల ప్రాంతంలో రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు డ్రైవర్ అదుపు తప్పి ఢీకొట్టాడు. బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బస్సులో ఇరుక్కుపోయిన మృతదేహాలను స్థానికులు, పోలీసులు జేసీబీ సహాయంతో అతి కష్టమ్మీద వెలికి తీశారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘోర ప్రమాదం కారణంగా జాతీయ రహదారి 163పై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.




హైదరాబాద్, పరిగి-బీజాపూర్ వైపు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు రెండు గంటల పాటు శ్రమించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ఘటన చందనవెల్లి గ్రామంలో విషాదఛాయలు నింపింది. పెళ్లింటో సందడి కాస్తా ఒక్కసారిగా విషాదంగా మారడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# రాజీవ్ యువ వికాసం స్కీం.. తొలి ఏడాది 5 లక్షల మందికి, అమల్లో ఐదేళ్ల రూల్



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద తొలి ఏడాది 5 లక్షల మందికి స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయనుంది. జూన్ 2న పంపిణీ చేయనున్న ఈ యూనిట్ల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అనర్హులను తొలగించడానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారు. గతంలో లబ్ధి పొందినవారు ఐదేళ్ల వరకు అనర్హులు. కుటుంబానికి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుంది.తెలంగాణలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాజీవ్ యువవికాసం పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద మొదటి సంవత్సరంలోనే 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు పత్రాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే నెల జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు ఈ పత్రాలు పంపిణీ చేయనున్నారు. మంజూరు చేసిన యూనిట్లను రాబోయే మూడు నెలల్లో, నెలకు రూ. 2 వేల కోట్ల చొప్పున నిధులు వెచ్చించి గ్రౌండింగ్ చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.ఈ పథకం అమలు కోసం జిల్లాల స్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల ఆమోదంతో పూర్తి చేసేందుకు సంబంధిత సంక్షేమ శాఖలు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 16.20 లక్షల మంది నిరుద్యోగ యువతీయువకులు స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు, ఇందులో అర్హులైన దాదాపు 5 లక్షల మందికి గరిష్టంగా రూ. 4 లక్షల విలువైన స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయనున్నారు. వివిధ కేటగిరీల యూనిట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించింది. రూ. లక్ష లోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కంటే తక్కువ దరఖాస్తులు రాగా.. రూ. 1-2 లక్షలు, రూ. 2-4 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి.ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో రూ. 2-4 లక్షల విలువైన 20 వేల యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే, ఏకంగా 3.24 లక్షల మంది అప్లయ్ చేసుకున్నారు. బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీ కార్పొరేషన్ పరిధిలో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో, వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు నిరంతరం శ్రమిస్తున్నాయి. ఈ పథకంలో అనర్హులు చొరబడకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. దరఖాస్తుదారుల గత చరిత్రను పరిశీలించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఇప్పటికే ఏదైనా సంక్షేమ కార్పొరేషన్ పరిధిలో లబ్ధి పొందినవారు, ఆ లబ్ధి పొందిన తేదీ నుంచి ఐదేళ్లపాటు మళ్లీ రుణం పొందడానికి అనర్హులు.వివిధ సంక్షేమ కార్పొరేషన్ల వద్ద ఉన్న సమగ్ర డేటాబేస్‌తో దరఖాస్తులను సరిపోల్చి అనర్హులను గుర్తించి వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. అంతేకాకుండా, లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ డేటాబేస్‌తో అనుసంధానం చేసి, వారు సమర్పించిన ఖాతాలు సరైనవా కాదా అని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మండలాలు, జిల్లాలు, మున్సిపాలిటీలు, నగరపాలికల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల జనాభా గణాంకాలను పరిగణలోకి తీసుకుని, ఆయా ప్రాంతాలకు కేటాయించాల్సిన యూనిట్ల సంఖ్యను ఖరారు చేయడానికి ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేసింది. ఒక కుటుంబంలో ఒక్కర్ని మాత్రమే అర్హులుగా పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# తిరుమల శ్రీవారి సేవ కోసం.. టీటీడీపై పోరాడి గెలిచిన తెలంగాణా భక్తుడు



అమరావతి : కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల పైన కొలువుతీరిన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి , సేవ చేయడానికి చాలామంది పరితపిస్తూ ఉంటారు. ఇక అటువంటి ఓ కుటుంబం శ్రీవారి మేల్ చాట్, తిరుప్పావై సేవ కోసం 2008 నవంబర్ 26వ తేదీన టీటీడీకి 21,250 డిడి చెల్లించి నిరీక్షించాడు. ఇక ఆ తర్వాత జరిగిన పరిణామాలతో టిటిడి పైన యుద్ధం ప్రకటించి స్వామివారి సేవ కోసం సుదీర్ఘ పోరాటమే చేశారు.స్వామి వారి సేవ కోసం కుటుంబం పోరాటంమహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీకి చెందిన చంద్రశేఖర్ దంపతులు వారి కుమారుడు, కోడలు, స్వామివారి మేల్ చాట్, తిరుప్పావై సేవ టికెట్ల కోసం దాదాపు 22 వేల రూపాయలను డిడి రూపంలో చెల్లించారు. సంవత్సరాలు గడిచిపోయిన స్వామివారి సేవకు వారికి అవకాశం దొరకలేదు. దీంతో చంద్రశేఖర్ టిటిడి పైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఆపై 2021 సెప్టెంబర్ 10వ తేదీన వారికి సేవలో పాల్గొనడానికి టిటిడి అవకాశం కల్పించింది.

జిల్లా వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించిన బాధిత కుటుంబం

కోవిడ్ మహమ్మారి కారణంగా సేవలు రద్దుచేసి వారికి బ్రేక్ దర్శనం కల్పిస్తామని అప్పట్లో సమాచారం కూడా ఇచ్చింది. దీంతో చంద్రశేఖర్ మహబూబ్నగర్ జిల్లా వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించారు. స్వామివారి సేవ కోసం అంత డబ్బు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే, దానిని రద్దు చేసి బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పడం అన్యాయమని, తమకు స్వామివారి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

వినియోగదారుల కమిషన్ న్యాయమూర్తి అనురాధ తీర్పు

లేనిపక్షంలో ఇంతకాలం తమ డబ్బులను సమయాన్ని వేస్ట్ చేసినందుకు టిటిడి 20 లక్షల రూపాయలు చెల్లించాలని ఆయన వినియోగదారుల కమీషన్ లో తనకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఇక 2024 మే 8వ తేదీన వినియోగదారుల కమిషన్ న్యాయమూర్తి అనురాధ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు నాలుగు రోజులలో శ్రీవారి సేవలో పాల్గొనే అవకాశం కల్పించాలని లేనిపక్షంలో వారికి 20లక్షల రూపాయలను చెల్లించాలని టిటిడిని ఆదేశించారు.

జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలను సవాలు చేసిన టిటిడి

మహబూబ్నగర్ జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలను సవాలు చేసిన టిటిడి రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించింది. అయితే ఈ సమస్యను జిల్లా స్థాయిలోనే పరిష్కరించుకోవాలని రాష్ట్ర వినియోగదారుల కమిషన్ సూచించడంతో మళ్లీ ఈనెల 15వ తేదీన దీనిపైన జిల్లా వినియోగదారుల కమిషన్ విచారణ చేపట్టి టిటిడి వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

టీటీడీకి షాక్ .. వినియోగదారుల కమిషన్ ఆగ్రహం

తాము ఇచ్చిన తీర్పుకు కట్టుబడి శ్రీవారి సేవ భాగ్యం కలిగించాలని, అలా కాకపోతే భక్తులకు చెల్లించాల్సిన 20 లక్షలలో 50% డిపాజిట్ చేయాలని, లేదంటే జైలుకు వెళతారా? అంటూ ప్రశ్నించింది. దీంతో టిటిడి అధికారులు ఆగస్టు 14, 15 తేదీలలో స్వామివారి సేవ చేయడానికి అవకాశం కల్పిస్తూ చంద్రశేఖర్ కుటుంబానికి టికెట్లు జారీ చేసింది. దీంతో స్వామి సేవకు టిటిడి పైనే గెలిచిన చంద్రశేఖర్ కుటుంబం సంతోషం వ్యక్తం చేస్తుంది.

# కాళేశ్వరం ఇష్యూలో విచారణకు మాజీ సీఎం కేసీఆర్..



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా సంచలనం రేపింది కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణ వ్యవహారం. ఈ ఇష్యూలో నిజాల్ని నిగ్గు తేల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే విచారణ ప్రారంభించిన కమిషన్ పలువురు అధికారులను సైతం విచారించింది. షెడ్యూల్ ప్రకారం జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియాల్సి ఉంది. కానీ కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలల పాటు పొడిగించింది. ఇప్పుడు ఈ విచారణలో కీలక పరిణామం చోటు చేసుకోబోతున్నట్టు సమాచారం.ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించారని భావిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించిన తర్వాతే.. ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ యోచిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు, గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను విచారించకుండానే.. కమిషన్‌కు అందిన పత్రాల ఆధారంగా నివేదిక సమర్పించేందుకు సిద్ధం అయ్యింది.అయితే ఒక వ్యక్తిపై అభియోగాలు నమోదు చేసేటప్పుడు, ఆ ఆరోపణలపై సదరు వ్యక్తి వివరణ ఇచ్చుకోవడానికి అవకాశం కల్పించాలి. ఈ మేరకు మాజీ సీఎం కేసీఆర్‌ను విచారణకు ఆహ్వానించి.. వివరణలు తీసుకోవాలని కమిషన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కమిషన్ విచారణ గడువును జూలై 31వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అంటున్నారు. దాంతో త్వరలోనే కేసీఆర్‌కు కమిషన్ సమన్లు పంపించే అవకాశాలున్నాయని ప్రచారం నడుస్తోంది.గతంలో ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై విచారణ జరిపిన జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ కూడా కేసీఆర్‌కు సమన్లు పంపింది. అయితే విచారణ పూర్తికాకుండానే తనను దోషిగా ప్రకటించేలా జస్టిస్ నర్సింహారెడ్డి ప్రకటనలు చేస్తున్నారంటూ కేసీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి వ్యవహారశైలిపై అభ్యంతరాలు వ్యక్తం చేసి.. ఆయన్ను విచారణ బాధ్యతల నుంచి తప్పించింది. ఆ తర్వాత విద్యుత్ విచారణ కమిషన్ బాధ్యతలు జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ స్వీకరించారు.కానీ ఆయన మాత్రం నిర్మాణాలను సమర్థిస్తూ కేసీఆర్ రాసిన లేఖనే ఆయన అభిప్రాయాలుగా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ మేరకు జస్టిస్ ఘోష్ కమిషన్ సైతం కేసీఆర్ వివరణను తెలుసుకునేందుకు రెడీ అవుతుందని అంటున్నారు. కేసీఆర్ కనుక విచారణకు హాజరైతే పొలిటికల్ గా ఏ పరిస్థితులు ఉంటాయి ? వివరణపై కమిషన్ ఎలా స్పందిస్తుంది ? వంటి అంశాలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

# పాక్‌కు ఊపిరి పోసిన చైనా- భారీ ప్రాజెక్ట్ స్పీడప్




న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద దాడి తరువాత భారత్ తీసుకుంటోన్న నిర్ణయాలు పాకిస్తాన్ కూసాలను కదిలిస్తోంది. అన్నింటికీ మించి భారత్ నుంచి ఆ దేశానికి సరఫరా అవుతోన్న నదీ జలాల సరఫరాను నిలిపివేయడం వల్ల దెబ్బ మీద దెబ్బ తగులుతోంది.పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా 1960లో పాకిస్తాన్‌తో కుదుర్చుకున్న ఇండస్ వాటర్ ట్రీటీని రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. తక్షణమే ఇది అమల్లోకి కూడా వచ్చింది. పాకిస్తాన్‌కు నీటి సరఫరా అందజేసే నదులపై నిర్మించిన రిజర్వాయర్ల గేట్లను మూసివేసింది.దీని ప్రభావం పాకిస్తాన్‌పై తీవ్రంగా పడింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌ను దెబ్బ కొట్టింది. ఖరీఫ్ సీజన్‌లో సరఫరా కావాల్సిన నదీ జలాల్లో 21 శాతం కొరత ఏర్పడినట్లు ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ అడ్వైజరీ కమిటీ వెల్లడించింది. దీనిపై ఓ ప్రకటన విడుదల చేసింది. చీనాబ్ నదీ ప్రవాహంలో అకస్మాత్తుగా తగ్గడం వల్ల ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పాకిస్తాన్‌లో 21 శాతం నీటి కొరత తలెత్తిందని అంచనా వేసింది.పాకిస్తాన్‌లో ఖరీఫ్ సీజన్ పంటలకు సింధు నదీ జలాలే ప్రాణవాయువుగా చెప్పుకోవచ్చు. సింధు- దాని ఉపనదుల నుంచి పాకిస్తాన్‌లో 80 శాతం పొలాలకు నీరు సరఫరా అవుతోంది. జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్‌పై నిర్మించిన సలాల్, రాంబన్ జిల్లాల్లో నిర్మితమైన బాగ్లిహార్ రిజర్వాయర్ల నుంచి ప్రతి సీజన్‌లోనూ ఈ నీళ్లు విడుదల అవుతుంటాయి.ఇప్పుడు పహల్గామ్ ఉగ్రవాద దాడిని దృష్టిలో పెట్టుకుని భారత్ ఈ రెండు రిజర్వాయర్ల గేట్లను మూసివేసింది. ఇది ఇక్కడితో ఆగేలా కనిపించట్లేదు. కిషన్‌గంగా డ్యామ్ విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలను తీసుకోవాలని భావిస్తోంది. నేడో, రేపో ఈ రిజర్వాయర్ గేట్లను మూసివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు.భారత్ తీసుకున్న ఈ చర్యల వల్ల పాకిస్తాన్‌లో ఖరీఫ్ సీజన్‌కు 21 శాతం నీటి కొరత తలెత్తిందని ఐఆర్ఎస్ఏ అడ్వైజరీ కమిటీ ప్రకటించిందంటే దాని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మారాలా వద్ద చీనాబ్ నది ప్రవాహం అకస్మాత్తుగా తగ్గడం పట్ల ఈ సలహా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.ఖరీఫ్ సీజన్ అంటే మే నుండి సెప్టెంబర్ వరకు నదీ జలాల లభ్యత గురించి అంచనా వేయడానికి ఐఆర్ఎస్ఏ సమావేశమైంది. భారత్ నుండి తక్కువ నీటి సరఫరా కారణంగా మారాలా వద్ద చీనాబ్ నది ఇన్‌ఫ్లో అకస్మాత్తుగా తగ్గిందని, దీనివల్ల ప్రారంభ ఖరీఫ్ సీజన్‌లో కొరత ఏర్పడిందని ఏకగ్రీవంగా నిర్ధారించింది.ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పాకిస్తాన్ ను ఆదుకోవడానికి ముందుకొచ్చింది దాని మిత్ర దేశం.. చైనా. గతంలో ప్రకటించిన ఓ భారీ నీటి పారుదల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించింది. 2026 నాటికల్లా ఈ ప్రాజెక్ట్ అందుబాటులోకి వచ్చేలా తక్షణ చర్యలకు దిగింది.ఖైబర్ ఫఖ్తున్ ఖ్వా ప్రావిన్స్ పరిధిలోని మొహ్మండ్ జిల్లాలో మొహ్మండ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో 2019లో ఈ రిజర్వాయర్ కమ్ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టింది చైనా. ముండా డ్యామ్ గా ఇది గుర్తింపు పొందింది. పెషావర్ కు అయిదు కిలోమీటర్ల దూరంలో స్వాత్ నదిపై ఈ భారీ ప్రాజెక్ట్ ను ప్రకటించింది.దీని నిర్మాణం పూర్తయితే 16,100 హెక్టార్లకు సాగునీరు అందుతుంది. అలాగే- 800 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చు. భారత్ ఇండస్ వాటర్ ట్రీటీని అబేయన్స్ లో పెట్టిన నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలని చైనా నిర్ణయించినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వెల్లడించింది.

# ఎందుకైనా మంచిది మాస్కులు రెడీ చేసుకోండబ్బా.. కేంద్రం ప్రభుత్వం రివ్యూ !



అమరావతి : సమసిపోయిందనుకున్న కరోనా వైరస్ కేసుల సమస్య మళ్లీ తలెత్తింది. సింగపూర్, హాంకాంగ్ లకే పరిమితమైందనుకున్నప్పటికీ- క్రమంగా విస్తరిస్తోంది. భారత్ లోనూ అడుగు పెట్టింది. సన్ రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ట్రావిస్ హెడ్, సూపర్ స్టార్ మహేష్ బాబు బంధువు, నటి శిల్పా శిరోద్కర్.. ఈ కోవిడ్ కేసుల బారిన పడ్డారు.అవే కాదు- దేశంలో 257 కరోనా వైరస్ యాక్టివ్ కేసులు నమోదయ్యాయి కూడా. వివిధ రాష్ట్రాల్లో ఈ కేసులు వెలుగులోకి వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ కేసుల పెరుగుదలపై అప్రమత్తంగా ఉన్నామని వెల్లడించింది. ఎప్పటికప్పుడు ఆరా తీస్తోన్నామని పేర్కొంది.దేశంలో కోవిడ్ పాజిటివ్ కేసుల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ , ఎమర్జెన్సీ మెడికల్ రిలీఫ్ , డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.కొన్ని రోజులుగా సింగపూర్, హాంకాంగ్‌లలో కోవిడ్ 19 పాజిటివ్ కేసుల పెరుగుదలపై చర్చించాయి. అందుబా టులో ఉన్న ప్రాథమిక సమాచారం ప్రకారం- ఆయా కేసుల తీవ్రత చాలావరకు స్వల్పమేనని అంచనా వేశాయి. ఆయా కేసుల్లో అసాధారణ తీవ్రత లేదని, ఈ వైరస్ బారిన పడ్డ వాళ్లెవరూ కూడా మరణించలేదని అధికారులు పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం కోవిడ్ 19 పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని అన్నారు. సోమవారం నాటికి దేశంలో యాక్టివ్ కోవిడ్-19 కేసుల సంఖ్య 257గా నమోదైంది. దేశ జనాభాను పరిగణ నలోకి తీసుకుంటే ఈ సంఖ్య చాలా తక్కువేనని, వీటి తీవ్రత కూడా స్వల్పంగానే ఉందని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ద్వారా దేశంలో కోవిడ్-19 సహా శ్వాసకోశ వైరల్ వ్యాధుల పర్యవేక్షణ కోసం బలమైన వ్యవస్థ అందుబాటులో ఉందని అధికారులు గుర్తు చేశారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ముప్పు సైతం పొంచివుంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండక తప్పదని చెబుతున్నారు. సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు తలెత్తితే వెంటనే డాక్టర్ ను సంప్రదించాల్సి ఉంటుంది.

# 'తల్లికి వందనం' అమలు వేళ బిగ్ ట్విస్ట్ - తాజా నిబంధనలతో..!



అమరావతి :ఏపీ మంత్రివర్గ భేటీ ఈ రోజు జరగనుంది. ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న వేళ ఈ సమావేశం కీలకంగా మారుతోంది. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది. తల్లికి వందనం తో పాటు గా అన్నదాత సుఖీభవ పథకాల మార్గదర్శకాల పైన చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో కొత్త పెట్టబడులు.. భూ కేటాయింపుల పైన చర్చించనున్నారు. రేషన్ వాహనాల రద్దు పైన తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఉద్యోగులు.. ఉపాధ్యాయుల అంశాల పైన నేటి సమావేశంలో చర్చకు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.

మంత్రివర్గ భేటీలో : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్దమైంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం పైన కసరత్తు చేస్తోంది. బడ్జెట్ లో ఈ పథకం కోసం నిధులు కేటాయించారు. హామీ ఇచ్చి విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ 15 వేలు చొప్పున ఇస్తామని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అదే సమయంలో ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇప్పుడు లబ్దిదారుల ఎంపికలో కీలకం కానున్నాయి. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు మూడు విడతల్లో అమలు చేయనున్నారు. తల్లికి వందనం పథకం మాత్రం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ ఇస్తామని చెబుతున్నారు. జూన్ 12న వేసవి సెలవులు పూర్తయి పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతున్నాయి.

తల్లికి వందనం : సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం అమలు దిశగా కసరత్తు వేగవంతం చేసారు. బడ్జెట్ లో ఈ పథకం కోసం నిధులు కేటాయించారు. హామీ ఇచ్చిన విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ 15 వేలు చొప్పున ఇస్తామని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అదే సమయంలో ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇప్పుడు లబ్దిదారుల ఎంపికలో కీలకం కానున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోగానే తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ఇప్పటి కే పలు మార్లు స్పష్టం చేసింది. అయితే, తాజాగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలతో ఈ పథకం అమలు విషయంలో కొత్త చర్చ మొదలైంది. చంద్రబాబు వ్యాఖ్యలతో శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార భరోసా విడుదల సమయంలో తల్లికి వందనం పై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం అమలు చేస్తామని మరో సారి స్పష్టం చేసారు. విద్యా సంవత్సరం ప్రారంభం లోగా ఇస్తామని చెబుతూనే... ఒక ఇన్ స్టాల్ మెంటా లేక ఎలా ఇవ్వాలనేది ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు.

ఒకే విడతలో ఇస్తారా : దీంతో, ఒకే విడతలో రూ 15 వేలు చెల్లిస్తారా.. రెండు విడతలుగా రూ 7500 చొప్పున చెల్లించే ఆలోచన చేస్తున్నారా అనే చర్చ మొదలైంది. ఇప్పటికే ఈ పథకం అమలుకు సంబంధించిన లబ్దిదారుల సంఖ్య... కావాల్సిన నిధుల పైన ఒక అంచనాకు వచ్చారు. ఇదే నెలలో అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను విడుదల చేయాల్సి ఉండటంతో ఇనిస్టాల్ మెంట్ అంశం తెర పైకి వచ్చినట్లు కనిపిస్తోంది. దీని పైన నేటి మంత్రివర్గ భేటీలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువు తున్నారు. అయితే ఇందులో ప్రాథమికం గా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యా శాఖ తేల్చి న్నట్లు సమాచారం. ఇదే సమ యం లో విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. ఆదాయ పన్ను చెల్లింపు దారులు. .తెల్లరేషన్ కార్డు లేనివారిని, 300 యూనిట్ల విద్యుత్ వినియోగిం చేవారిని, కారు కలిగి ఉన్న వారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగులు కలిగి ఉన్నవారికి పథకం అందటం లేదు. ఇక, ఇప్పుడు కొత్త నిబంధనలను అధికారికంగా ఖరారు చేయాల్సి ఉంది.

# BRS's KT Rama Rao Asks For Rs 25 Lakh Compensation For Gulzar Houz Fire Victims



BRS working president KT Rama Rao has raised a demand for compensation of Rs 25 lakhs to the families of victims of Gulzar Houz fire incident. According to the reports, KTR also held the state government responsible for the incident, in which, more than 17 people lost their lives.KTR highlighted the absence of basic firefighting equipment such as oxygen cylinders, water, and breathing masks, which, if provided, could have potentially saved lives. The incident underscored the glaring gaps in emergency preparedness, particularly in areas teeming with people.Expressing his condolences, Rama Rao visited the site and attended a memorial service organized by the Agarwal Samaj. He paid homage to the victims, a family with over 125 years of history in the vicinity of Charminar. During his speech, he condemned the Congress government for misallocating funds towards superficial events like beauty pageants rather than bolstering emergency services. He advocated for a comprehensive review of fire safety measures, emphasizing the need for regular drills, staff training, and infrastructural improvements to avert future tragedies.Yogi Adityanath DROPS BOMBSHELL: “Pakistan Se Poochh Lena” BrahMos Missile Used in Operation SindoorYogi Adityanath DROPS BOMBSHELL: “Pakistan Se Poochh Lena” BrahMos Missile Used in Operation SindoorRama Rao also criticized Chief Minister A Revanth Reddy for not visiting the victims' families, a gesture that would have been significant given Reddy's roles in the Home and Municipal Administration departments.He also labeled the government's compensation of Rs 5 lakh per victim as insufficient and proposed an increased ex gratia of Rs 25 lakh per victim. "This is not about politics, but it is about ensuring no one else has to endure such horror," he remarked, extending BRS's support to the affected families and urging the government to respond with compassion and empathy.

# SC Raps MP Minister for Calling Col Sofiya Qureshi ‘Sister of Terrorists’, Calls Apology ‘Crocodile Tears’

The Supreme Court on Monday expressed scepticism over Madhya Pradesh BJP minister Kunwar Vijay Shah's apology for his remarks against Colonel Sofiya Qureshi, questioning whether it was merely "crocodile tears" to escape legal accountability.Colonel Qureshi, alongside Wing Commander Vyomika Singh, had briefed the media on the military aspects of Operation Sindoor.A bench comprising Justice Surya Kant and Justice N Kotiswar Singh stated that they did not require the minister's apology.The apex court directed the Madhya Pradesh police to establish a Special Investigation Team (SIT) to look into the matter. The SIT must be constituted by Tuesday, 20 May, under the direction of the state's Director General of Police (DGP). It should comprise three senior Indian Police Service (IPS) officers of the Madhya Pradesh cadre, including one female officer.Additionally, the bench ordered that all three officers should be "from outside the state" and that the team should be led by an officer of at least Inspector General (IG) rank, while the other two should not be below the rank of Superintendent of Police (SP).In a video of a public speech that went viral on social media, Kunwar Vijay Shah was seen referring to Colonel Sofiya Qureshi as a "sister of terrorists".

# Foreign Secretary Vikram Misri Says US Played No Role In India-Pakistan Ceasefire



In a detailed session with a parliamentary committee, Vikram Misri, India's Foreign Secretary, clarified that the ceasefire agreement with Pakistan had no involvement from the United States, countering claims about American mediation in the matter. This clarification came in response to inquiries made by some opposition members regarding US President Donald Trump's repeated claims of having played a pivotal role in ceasing hostilities between India and Pakistan. Misri emphasized that the ceasefire was a result of direct discussions between the two countries, devoid of any external influence.During the meeting, Misri responded to concerns about President Trump's public statements, suggesting that Trump's decision to claim a central role in the ceasefire negotiations was made without India's consent. "Donald Trump did not take our permission to come to centre stage. He wanted to come to centre stage, so he came," Misri stated, firmly dismissing any notion of US involvement in the peace-making process.The Foreign Secretary also addressed queries about the nature of the conflict, reaffirming that the skirmish remained within the realm of conventional warfare, with no indications of nuclear threats from Pakistan. This statement was to allay fears of an escalation into nuclear conflict, highlighting that both nations maintained restraint in their military engagem ents.Furthermore, Misri touched upon the military dynamics during the conflict, particularly in relation to Pakistan's use of Chinese-origin military hardware. He downplayed the significance of the equipment's origin, focusing instead on the effectiveness of India's retaliatory strikes on Pakistani airbases. However, when pressed for details regarding Indian aircraft losses, Misri refrained from providing specifics, citing national security reasons.In another part of the discussion, the Foreign Secretary sought to clarify misconceptions surrounding a statement by External Affairs Minister S Jaishankar regarding Operation Sindoor. Misri elucidated that Jaishankar's comments were meant to inform that India had targeted only terror bases in Pakistan and Pakistan-Occupied-Kashmir, aligning with India's stance against terrorism.The meeting, led by Congress MP Shashi Tharoor, was attended by various political leaders, including Abhishek Banerjee from Trinamool, Congress' Rajeev Shukla and Deepender Hooda, AIMIM's Asaduddin Owaisi, and BJP's Aparajita Sarangi and Arun Govil. The gathering aimed to dissect the aftereffects of Operation Sindoor, India's military response to the Pahalgam attack, amidst the backdrop of heightened tensions between India and Pakistan, both nuclear-capable nations.

# TMC Nominates Abhishek Banerjee For Op Sindoor Delegation, Day After Party Pulled Out Yusuf Pathan's Name



The Trinamool Congress on Tuesday nominated party general secretary Abhishek Banerjee to be part of an all-party parliamentary delegation involved in the global outreach for Operation Sindoor.This announcement followed a day after Baharampur MP Yusuf Pathan opted out of the delegation.West Bengal Chief Minister and TMC chief Mamata Banerjee with the party s National General Secretary Abhishek BanerjeeWest Bengal Chief Minister and TMC chief Mamata Banerjee with the party's National General Secretary Abhishek BanerjeeMaking the announcement on X, the party stated: "We are delighted to share that our Chairperson Mamata Banerjee has nominated National General Secretary Abhishek Banerjee to represent the Trinamool Congress in the all-party delegation for India's global outreach against terrorism."The statement further added: "At a time when the world must come together to confront the escalating threat of terrorism, Abhishek Banerjee's inclusion brings both conviction and clarity to the discussion. His participation will not only signify Bengal's firm stance against terrorism but will also enhance India's collective voice on the global platform."The Central Government has selected 51 political leaders, MPs, and former ministers from across party lines to be part of seven delegations heading to key world capitals to present India's stance on terrorism, in the context of Operation Sindoor.

**Why TMC Was Unhappy**

Despite the outreach, the Trinamool Congress expressed dissatisfaction over the Centre's handling of the nominations, claiming it was not consulted before the names were finalised.Trinamool chief Mamata Banerjee stated that no official request for nominations was made to the "mother party"."They (the Centre) cannot decide the name. If they request the mother party, the party will decide the name. That is the custom; that is the system. We support the Central Government on matters of foreign policy and stand firmly with them," Mamata Banerjee told reporters.Abhishek Banerjee echoed this view, reaffirming that while the party supports the government on national security, it reserves the right to nominate its own representatives."We stand with the Central Government on all matters related to national interest, combating terrorism, and safeguarding the nation. However, the Central Government cannot determine who will represent the Trinamool Congress in the delegation. That is for our party to decide. If they need one representative, we can send five-but the Central Government must demonstrate good faith," he stated.Yusuf Pathan had initially been named as part of the delegation led by JDU MP Sanjay Kumar Jha, which is set to visit Indonesia, Malaysia, South Korea, Japan, and Singapore. However, the former cricketer-turned-MP later indicated that he would not be available to join.Additionally, senior Trinamool leader Sudip Bandyopadhyay was also invited but declined due to health concerns.

# Ex president Joe Biden diagnosed with cancer!



Former president of United States, Joe Biden is reportedly diagnosed with a peculiar case of prostate cancer, and this detail has been kept under the sheets for undisclosed attention. This has become a topic of discussion, and there are several theories and debates happening on the same.According to the communication that has been released to the media, Joe Biden has reportedly been diagnosed with prostate cancer.According to media reports Jill Biden, the First Lady of the United States, is facing criticism after former President Joe Biden was reportedly diagnosed with prostate cancer. Some people are accusing her of "elder abuse," saying she is letting him continue in office despite his health problems.They believe this could be part of a bigger plan to hide the truth about his condition from the public. Critics are also raising concerns about President Biden's physical and mental fitness to lead the country. Many are questioning why the White House has not shared full details about his health. This situation has led to political backlash, with some demanding transparency and accountability.They feel that Jill Biden may be putting political goals above her husband's well-being. The issue has sparked debate across the U.S., especially with the next presidential election getting closer.However, it must be primarily noted that these are allegations and theories that are being spread about Jill and we have to see how things actually pan out in the due course.

# Beware Indians: After Deportation, It's Premanent Ban!



It is already known that Donald Trump administration in the United States has been warning, illegal immigration and also the global population about unauthorised to stay in their country. In this context, the Indian embassy has issued a pretty significant warning to the Indian community that has been staying in the United States.According to the Indian embassy, individuals who remain in the United States beyond their permitted duration risk immediate deportation and could face a lifetime ban on reentry.This warning applies to all categories of non-immigrant visas, including tourist, student, business, and work visas. The embassy emphasized that visa holders must leave the U.S. before their authorized stay expires, even if their visa itself remains valid.Additionally, the embassy highlighted that international visitors staying over 30 days must comply with federal registration requirements. Non-compliance could lead to fines, jail time, and permanent ineligibility for future U.S. travel or immigration.The advisory comes amid increasing scrutiny of visa compliance and a crackdown on illegal stays. The U.S. government is reinforcing its stance to deter unauthorized immigration and ensure lawful entry procedures are respected.Indian travelers are strongly advised to understand their visa terms, track their departure deadlines, and avoid overstay at all costs to protect future travel eligibility to the United States.

# Indian student wins legal battle against deportation



It is already known that the Donald Trump administration in the United States has been going particularly hard against the immigration population. The Trump administration had recently introduced the ideology of deportation and forced evacuation of immigrants who had crossed the designated timelines.On that note, something interesting has happened with an Indian PhD student who has managed to win the legal battle against the U.S. government.Going into the story, Priya Saxena, a 28-year-old Indian PhD student at the South Dakota School of Mines and Technology, has won a legal battle against the U.S. Department of Homeland Security (DHS), which had revoked her F-1 student visa in April 2025.The DHS cited a minor 2021 traffic violation already resolved with a fine as grounds for the deportation and also deleted her SEVIS record, threatening her ability to graduate. Saxena challenged the action in court, arguing it was unjust and harmful.A federal judge granted her a temporary restraining order, enabling her to complete her doctoral studies and graduate on May 10. The court later issued a preliminary injunction barring DHS from detaining her without court approval, calling the agency's actions "likely unlawful."The verdict in this case could potentially encourage more Indian students to go against the local administration with regard to the deportation notices. This might not be a problem for the Trump administration, and it has to be seen how they would react to the same.

# Why PK Met Chandrababu On Stage: Social Media Debates!

Controversial actress, Poonam Kaur is known for making the most provocative and abrasive statements on social media in cryptic and inconclusive manner. She has the reputation of making shocking allegations against mainstream superstar Director in Telugu cinema and also indirectly targeting a star Hero.While this narrative is happening on one side with Poonam of sharing such posts on her social media handles, she has now done something very interesting.The latest pictures of Poonam that have been circulated on social media she is seen sharing the stage with Andhra Pradesh chief Minister Chandrababu Naidu.Poonam took to social media to share picture of herself alongside Chief Minister Chandrababu Naidu. "Gifted a patachitra artwork which represents the essence of #amravati to none other than CM of Andhra Pradesh @ncbn #narachandrababu naidu garu." She tweeted on that note.Poonam took the occasion to share the mentioned painting with the chief minister of Andhra Pradesh, and these pictures are now going all over.However, the point that must be noted, here is that Poonam Kaur often makes allegations against one leading politician and his close associate who are a part of the Chandrababu administration.With so much happening in the background this meeting between PK and Chandrababu on stage has become a new discourse on social media.



# Pawan Kalyan asks for security against sleeper cells!



It is already known that Andhra Pradesh Deputy chief minister Pawan Kalyan has taken a strong nationalist stand and he is leaving no stone unturned to ensure overall security in the state.The latest news is that the deputy chief minister has called for elevated security arrangements across Andhra Pradesh, in view of the prevailing situation between the cross-border landscape. He instructed the Andhra Pradesh police department to be watchful of the proceedings. Keeping in mind national security, Deputy Chief Minister Pawan Kalyan has instructed the police and administrative departments to be vigilant against terrorist movements and traces of their sympathizers in all districts of the state of Andhra Pradesh. He has written letters to the Chief Secretary of the state government and the state DGP making various suggestions to this effect.He said that after Operation Sindoor, the time has come to be vigilant at all times and coordination with the relevant departments is needed on this. In the wake of the arrest of a young man in Vizianagaram by the intelligence agencies of the Telugu states who had links with IS and were plotting blasts, our state police should take more stringent action.He directed all district officials to be immediately alerted about the presence and movements of terrorist sympathizers, sleeper cells, illegal immigrants, and Rohingyas, and to bring any traces of terrorism or their presence anywhere to the attention of higher authorities and conduct a thorough investigation.With this order coming directly from the deputy chief minister himself, the police Department is advised to take proper care of the same.

రాయల్ జర్నలిజం

ROYAL JOURNLISAM










# ముంబై జట్టులోకి ముగ్గురు మొనగాళ్లు




ఐపీఎల్ 2025లో మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఇందులో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు ఉన్నాయి. ఇప్పుడు నాలుగో జట్టు ఇంకా ప్లేఆఫ్‌లోకి ప్రవేశించలేదు. దీని కోసం ముంబై ఇండియన్స్ బలమైన పోటీదారుగా పరగణించబడుతోంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. అదే సమయంలో ప్లేఆఫ్స్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టు మూడు కీలక మార్పులు కనిపించాయి. పలు కారణాలతో దూరమైన ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్, విల్ జాక్స్ స్థానంలో ముగ్గురు కొత్త ఆటగాళ్లను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకుంది. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది.ఇంగ్లాండ్ ఆటగాళ్లైన జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్‌లతో పాటు శ్రీలంకకు చెందిన చరిత్ అసలంకను ముంబై జట్టులోకి తీసుకున్నారు. వారిని విల్ జాక్స్, కార్బిన్ బాష్, ర్యాన్ రికెల్టన్ స్థానాల్లో రీప్లేస్‌మెంట్‌గా ముంబై యాజమాన్యం పేర్కొంది. ప్లేఆఫ్స్ నుంచి వారు అందుబాటులో ఉంటారని వెల్లడించింది. భారత్- పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తత కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు రద్దు చేయబడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత విదేశీ ప్లేయర్లు తమ దేశాలకు తిరిగి వెళ్లారు. కొంత మంది ఆటగాళు తిరిగి వచ్చినప్పటికీ కొందరు జాతీయ విధుల కారణంగా ఐపీఎల్‌కు తిరిగి రాలేకపోయారు. ఇందులో ముగ్గురు ముంబై ఇండియన్స్ ఆటగాళ్లు కూడా ఉన్నారు. వారే విల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్‌లకు బదులుగా జానీ బెయిర్‌స్టో, చరిత్ అసలంక, రిచర్డ్ గ్లీసన్‌లను జట్టులోకి తీసుకున్నారు.

**ముగ్గురు ఆటగాళ్లతో ఒప్పందం**

ముంబై ఇడియన్స్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ కోసం ఈ ముగ్గురు ఆటగాళ్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇంగ్లాండ్ డాషింగ్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ స్థానంలో వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ జానీ బెయిర్‌స్టోను జట్టులోకి తీసుకున్నారు. జానీ బెయిర్‌స్టో రూ.5.25 కోట్లతో జట్టులోకి తీసుకున్నారు. ఇది కాకుండా, ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ రిచర్డ్ గ్లీసన్‌ను ర్యాన్ రికెల్టన్ స్థానంలో రూ.1 కోటి ధరకు జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, కార్బిన్ బాష్ స్థానంలో చరిత్ అసలంకను రూ.75 లక్షల ధరకు కొనుగోలు చేశారు. కాగా ముంబై ఇండియన్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరాలంటే రాబోయే 2 మ్యాచుల్లో తప్పకుండా గెలవాల్సిందే.

# లసిత్ మలింగ భారీ రికార్డును బ్రేక్ చేసిన హర్షల్ పటేల్

సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బౌలర్ హర్షల్ పటేల్ ఐపీఎల్‌లో భారీ రికార్డు సాధించాడు. హర్షల్ పటేల్ లసిత్ మలింగ భారీ ఐపీఎల్ రికార్డును బ్రేక్ చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హర్షల్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నాడు. హర్షల్ పటేల్ ఐడెన్ మార్క్రమ్ వికెట్ తీసుకుని ఐపీఎల్‌లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ఈ మైలురాయిని చేరుకున్న అత్యంత వేగవంతమైన బౌలర్‌గా హర్షల్ పటేల్ గొప్ప రికార్డును నమోదు చేశాడు.

లసిత్ మలింగ రికార్డును బ్రేక్ చేసిన హర్షల్ పటేల్

గతంలో ఐపీఎల్ సిరీస్‌లో లసిత్ మలింగ 2444 బంతుల్లో 150 వికెట్లు తీసి రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు జరిగిన ఐపీఎల్ సిరీస్‌లో అతి తక్కువ బంతుల్లో 150 వికెట్లు తీసిన రికార్డు అదే. ఐపీఎల్‌లో లసిత్ మలింగను ఒక లెజెండ్‌గా భావిస్తుండగా.. హర్షల్ పటేల్ ఇప్పుడు మలింగ రికార్డును బ్రేక్ చేశాడు. హర్షల్ పటేల్ ఐడెన్ మార్క్రమ్ వికెట్ తీసుకునేటప్పుడు అతను ఐపీఎల్‌లో 2381 బంతులు మాత్రమే బౌలింగ్ చేశాడు. హర్షల్ పటేల్ మలింగ కంటే 63 బంతులు తక్కువ వేసి 150 వికెట్లు పడగొట్టడం గమనార్హం.ఈ జాబితాలో యుజ్వేంద్ర చాహల్ మూడో స్థానంలో ఉన్నాడు. చాహల్ 2543 బంతుల్లో 150 వికెట్లు పడగొట్టాడు. డ్వేన్ బ్రావో 2656 బంతుల్లో 150 వికెట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. బుమ్రా ఐదో స్థానంలో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా 2832 బంతుల్లో ఈ ఘనతను సాధించాడు.

ఐపీఎల్ సిరీస్‌లో అతి తక్కువ బంతుల్లో మొదటి 150 వికెట్లు తీసిన బౌలర్ల జాబితా ఇదే..

హర్షల్ పటేల్ - 2381 బంతులు

లసిత్ మలింగ - 2444 బంతులు

యుజ్వేంద్ర చాహల్ - 2543 బంతులు

డ్వేన్ బ్రావో - 2656 బంతులు

జస్‌ప్రీత్ బుమ్రా - 2832 బంతులు

లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో హర్షల్ పటేల్ 4 ఓవర్లలో 49 పరుగులు ఇచ్చి నిరాశపరిచాడు. ఈ సంవత్సరం హర్షల్ పటేల్ ఓవర్‌కు సగటున 9.59 పరుగులు ఇచ్చాడు. హర్షల్ పటేల్ వికెట్లు తీస్తున్నప్పటికీ పరుగులు సాధించడంలో ఇబ్బంది పడుతున్నాడు.

# హృతిక్‌తో ఎన్టీఆర్ ధూమ్మ్ ధామే!



ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ టీజర్ ఏది? అంటే కచ్చితంగా అది వార్ 2 కావొచ్చు. ఎందుకంటే ఇందులో ఆర్.ఆర్.ఆర్ నటుడు ఎన్టీఆర్ నటిస్తున్నాడు గనుక! ఆర్ఆర్ఆర్ నాటు నాటుతో భారతదేశానికి ఆస్కార్ తెచ్చిన నటుడి ఇన్వాల్వ్ మెంట్ యష్ రాజ్ ఫిలింస్ వార్ 2కి గౌరవాన్ని పెంచింది. ప్రస్తుతం ఉత్తరాది, దక్షిణాది అనే తేడా లేకుండా సర్వత్రా ఉత్కంఠ పెంచుతున్న ఏకైక సినిమా వార్ 2 అనడంలో ఎలాంటి సందేహం లేదు.అందుకే అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్, ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా హృతిక్ రోషన్ ఫ్యాన్స్ తో పాటు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కళ్లు కాయలు కాసేలా వేచి చూస్తున్నారు. అయితే అలాంటి వీరాభిమానులకు అదిరిపోయే ట్రీట్ ముందుందని తాజాగా రిలీజైన టీజర్ చెబుతోంది. ముందే అంచనా వేసినట్టే టీజర్ లో యాక్షన్ కంటెంట్ పరాకష్టను ఆవిష్కరిస్తోంది. నింగి నేల ఆకాశం కాదేదీ వార్ కనర్హం! అన్న చందంగా హృతిక్, తారక్ ఒకరితో ఒకరు పోటీపడుతూ చెలరేగిపోయారు. ఆ ఇద్దరూ ఒకరికొకరు ఎదురు పడితే యుద్ధ భీభత్సం ఎలా ఉంటుందో రక్తి కట్టించేలా తెరకెక్కించారని టీజర్ నమ్మకం పెంచింది.వార్ 2 టీజర్ చూడగానే ధూమ్ ఫ్రాంఛైజీ చిత్రాలకు ఇది ఎంతమాత్రం తగ్గదని, మొన్నటికి మొన్న వచ్చిన షారూఖ్ పఠాన్ లోని యాక్షన్ కంటెంట్ కి మించి ఉంటుందని భరోసానిచ్చింది. హృతిక్ వర్సెస్ టైగర్ ష్రాఫ్ వార్ సన్నివేశాల్ని మించి, హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ యాక్షన్ సన్నివేశాల్ని అయాన్ ముఖర్జీ వర్కవుట్ చేస్తున్నాడని అర్థమవుతోంది. ముఖ్యంగా రా ఏజెంట్, బెస్ట్ సోల్జర్ హృతిక్ రోషన్ ని ఢీకొట్టేవాడిగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎంట్రీ మరో లెవల్లో వర్కవుటైంది. ఎన్టీఆర్ వేషధారణ, లుక్, కాస్ట్యూమ్స్ ప్రతిదీ ఎంతో అందంగా ఆకర్షణీయంగా కనిపించాయి. తారక్ తన లుక్ కోసం ఎక్స్ ట్రా ఎఫర్ట్ ఎందుకు పెడుతున్నాడో ఇప్పుడు వార్ 2 టీజర్ తో క్లారిటీ వచ్చేసింది. భారీ యాక్షన్ ఎంటర్ ట్రైనర్ లో నువ్వా నేనా? అంటూ పోటీపడుతూ హృతిక్- ఎన్టీఆర్ సృష్టించిన భీభత్సం నిజంగా రక్తి కట్టిస్తోంది. ఇండియా బెస్ట్ సోల్జర్, రా ఏజెంట్ కబీర్ తో పోటీపడేవాడిగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ట్ చేసే వార్ ఏమిటన్నది తెరపైనే చూడాలి. నీకు నేనెవరో తెలీదు! అంటూ తారక్ ఇచ్చిన ఎంట్రీ అభిమానులను వెంటాడటం ఖాయం.వార్ 2 ఇప్పుడు మోస్ట్ అవైటెడ్ చిత్రాల జాబితాలో కచ్చితంగా ఉంది. ఇది కూడా 1000 కోట్లు వసూళ్లు తేగలదు అనే నమ్మకం పెరిగింది. అయితే అయాన్ ముఖర్జీ టీజర్ ని ఎంత గ్రిప్పింగ్ గా ఆవిష్కరించారో అంతకుమించి ట్రైలర్ తో హైప్ పెంచాల్సి ఉంది. టీజర్ , ట్రైలర్ కంటే గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో సినిమాని రక్తి కట్టించాల్సి ఉంటుంది. హృతిక్ ని క్రిష్ ఫ్రాంఛైజీ, ధూమ్ 2లో చూసిన ప్రేక్షకులు అంతకుమించి చూడాలనుకుంటారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ని ఆర్.ఆర్.ఆర్ కొమరం భీమ్ ని మించిన ఫోర్స్ తో చూడాలని ఫ్యాన్స్ అనుకుంటారు. దానికి తగ్గట్టే సినిమా ఆద్యంతం రక్తి కట్టించేలా రూపొందించాడని భావిద్దాం. టీజర్ ఇన్ స్టంట్ హిట్. మరి సినిమా ఏ రేంజులో ఉంటుందో వేచి చూడాలి.

# కార్తి ఖైదీ 2లో తెలుగు స్టార్..?



కోలీవుడ్ స్టార్ కార్తి సర్దార్ 2 సినిమా పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా తర్వాత లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో ఖైదీ 2 ని లైన్ లో పెట్టాడు. అటు లోకేష్ కూడా రజినీకాంత్ కూలీ పూర్తి చేసి కార్తి సినిమాను మొదలు పెట్టే ప్లానింగ్ లో ఉన్నాడు. ఐతే లోకేష్ కార్తి తో చేసే ఖైదీ 2 సినిమాలో తెలుగు స్టార్ హీరోని కూడా తీసుకునే ఛాన్స్ ఉన్నట్టు కోలీవుడ్ టాక్. ఇప్పటికే రజినీకాంత్ కూలీ సినిమాలో లోకేష్ మన కింగ్ నాగార్జునని తీసుకున్నారు. అంతేకాదు కన్నడ స్టార్ ఉపేంద్ర కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు.ఇప్పుడు ఖైదీ 2 సినిమాలో కూడా లోకేష్ టాలీవుడ్ స్టార్ ని భాగం చేస్తున్నారట. ఐతే ఆ స్టార్ ఎవరన్నది ఇంకా తెలియలేదు. లోకేష్ కనకరాజ్ సినిమాల్లో మిగతా హీరోల క్యామియో స్పెషల్ ఎట్రాక్షన్స్ గా నిలుస్తాయి. కమల్ తో చేసిన విక్రం సినిమాలో చివర్లో సూర్య రోలెక్స్ పాత్రలో అదరగొట్టాడు. సినిమాకు అది ఒక హై ఇచ్చింది. సూర్య రోలేక్స్ రోల్ తో ఫుల్ లెంగ్త్ సినిమా చేయాలని ఫ్యాన్స్ కోరే రేంజ్ లో అది క్లిక్ అయ్యింది.ఖైదీ సినిమాలో ఢిల్లీ పాత్రలో కార్తి ఏ రేంజ్ లో అదరగొట్టాడో తెలిసిందే. ఇప్పుడు ఖైదీ 2 లో కూడా మరోసారి రచ్చ చేయాలని చూస్తున్నాడు. ఐతే ఖైదీ 2 లో నటించే తెలుగు స్టార్ ఎవరన్నది తెలుసుకోవాలని చూస్తున్నారు. కార్తి రీసెంట్ గా నాని హిట్ 3 చివర్లో సర్ ప్రైజ్ చేశాడు. హిట్ 4 లో కార్తి చేస్తాడని హింట్ ఇస్తూ శైలేష్ కొలను చేసిన ప్రయత్నం అదిరిపోయింది.ఇప్పుడు ఖైదీ 2 కోసం కార్తి కోసం మరో తెలుగు హీరో చేయడానికి రెడీ అయ్యాడు. కార్తి సినిమా అంటే తమిళ్ తో పాటు తెలుగులో కూడా మంచి బజ్ ఉంటుంది. సూర్య కన్నా తర్వాత వచ్చినా కూడా కార్తి కి తెలుగు ఆడియన్స్ బాగా కనెక్ట్ అయ్యారు. కార్తి తెలుగు కూడా బాగా మాట్లాడుతాడు కాబట్టి ఇక్కడ కూడా అతనికి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక రాబోతున్న సర్దార్ 2, ఖైదీ 2 ఇలా అన్ని సినిమాలకు మన దగ్గర కూడా మంచి మార్కెట్ జరిగే ఛాన్స్ ఉంటుంది.

# రౌడీ జనార్దన్‌తో కళావతి ఫిక్సైందా!

కీర్తి సురేష్ నటిగా ఫుల్ బిజీగా ఉంది. తెలుగు, తమిళ్, హిందీ అంటూ మూడు భాషల్ని దున్నేస్తుంది. అవకాశం రావడం ఆలస్యం అనే మాటకు ఛాన్స్ ఇవ్వకుండా పనిచేస్తుంది. హీరోయిన్ రోల్ అయినా.. .సిస్టర్ రోల్ అయినా సరే మనసుకు నచ్చిందంటే కమిట్ అవుతుంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లు సైతం చేస్తుంది. ప్రస్తుతం అక్కా అనే వెబ్ సిరీస్ లో బోల్డ్ గా నటిస్తుంది. పాత పద్దతిలో వెళ్తే పనవ్వదని గ్రహించిన అమ్మడు రూట్ మార్చి గ్లామర్ పాత్రలకు సైతం సై అనడంతోనే ఇదంతా సాధ్యమైంది.టాలీవుడ్ లో అమ్మడు ఇంకా చాలా సినిమాలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అక్కడా సిరీయస్ గానే ఫోకస్ చేస్తుంది. మహేష్, నాని లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. కానీ రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ లాంటి స్టార్లను మాత్రం ఇంకా అందుకోలేదు. వాళ్లతో ఛాన్స్ ఎప్పుడొస్తుందా? అని ఎదురు చూస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మడికి వాళ్లతో ఛాన్స్ రాకపోయినా విజయ్ దేవరకొండతో నటించే అవకాశం వచ్చింది.రవి కిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ హీరోగా ఓ సినిమా చేయనున్నాడు. ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మిస్తు న్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ని తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందులో కీర్తి రోల్ రొమాంటిక్ గా ఉంటుందిట. హీరోతో లిప్ లాక్ సన్నివేశాలుంటాయని వినిపిస్తుంది. ఇప్పటి వరకూ కీర్తి ఏ హీరోతో లిప్ లాక్ వేయలేదు.సర్కారు వారి పాటలో మహేష్ కి జోడీగా నటించింది.ఆ సినిమాతోనే అమ్మడు రొమాంటిక్ గేట్లు ఓపెన్ చేసింది. అందులో లిప్ లాక్ సన్నివేశాలకు సంబంధించి మూవ్ మెంట్స్ మాత్రమే ఇచ్చింది. రౌడీ జనార్దన్లో మాత్రం రియల్ గానే లిప్ లాక్ వేసే వేస్తుందని విని పిస్తుంది. ప్రస్తుతం విజయ్ కింగ్ డమ్ పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా రిలీజ్ అనంతరం రౌడీ జనార్దన్ మొదలవుతుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM